జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 03 జూన్ 2026 | సంపుటి: 19 | సంచిక: 87 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , జ్యేష్ఠ మాసము , తిథి: ప్రథమ - 16:40:04 వరకు నక్షత్రంజ్యేష్ఠ - 19:09:15 వరకు కరణంకౌలవ - 16:40:04 వరకు పక్షంకృష్ణ యోగంసిద్ధ - 06:18:08 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు

**దేశవ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే ఛాన్స్**
**దక్షిణాది రాష్ట్రాల్లో విస్తృతంగా వర్షాలు**

న్యూఢిల్లీ,జూన్2(ప్రజాజ్యోతి): దేశవ్యాప్తంగా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాలు స్వల్ప ఆలస్యంతో కేరళలోకి ప్రవేశించేందుకు సిద్ధమవుతున్నాయి. భారత మిగతా1 2లో..

### కారుణ్య నియామకాలకు కుమార్తెలూ అర్హులే

**సంచలన తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు**

న్యూఢిల్లీ,జూన్2(ప్రజాజ్యోతి): కారుణ్య నియామకాలకు వివాహిత కుమార్తెలు కూడా అర్హులేనని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. వివాహిత కుమార్తెను కుటుంబం నిర్వచనం నుంచి మినహాయించడం మిగతా 2లో..

# తెలంగాణ కోటి రత్నాలవీణ

## త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల



- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- 67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ

### అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం

"రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నాం"

**- రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి**

హైదరాబాద్, జూన్ 2(ప్రజాజ్యోతి): తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ వేడుకలలో భాగంగా విధుల్లో ఉత్తమ సేవలు అందించిన పలువురు పోలీసు అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా విశిష్టసేవా పురస్కారాలను ప్రదానం చేశారు. "పుట్టుక నీది, చావు నీది.. బతుకంతా దేశానిది" అన్న ప్రజాకవి కాళోజీ నారాయణరావు మాటలను సీఎం రేవంత్ రెడ్డి స్మరించుకున్నారు. కాళోజీ స్ఫూర్తితోనే తాము అధికారం మిగతా 2లో..



# తెలంగాణ సంస్కృతిని ముందుకు తీసుకెళతాం

### అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది

### ఢిల్లీలో తెలంగాణ అవరతణ వేడుకల్లో నితిన్ నబీ

న్యూఢిల్లీ,జూన్2(ప్రజాజ్యోతి): తెలంగాణ అభివృద్ధి, సంస్కృతిని ముందుకు తీసుకువెళ్లాలన్నది బీజేపీ సంకల్పం' అని బిజెపి జాతాయ అధ్యక్షుడు నితిన్ నబీన్ అన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. పీఎం కిసాన్ యోజన ,ముద్ర లోన్లు, జన్ ధన్ ఖాతాలు అందించాం. మౌలిక వసతులు,రోడ్లు,రహదారులు, రైల్వేలైన్లు ఏర్పాటు చేస్తున్నాం. వికసిత భారత్ కావాలంటే వికసిత తెలంగాణ కావాలి. ఒక అవినీతి పరుడు చేతుల్లోంచి మరో అవినీతి మిగతా 12లో..

### ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక

**రాష్ట్ర ప్రజలకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు**

న్యూఢిల్లీ,జూన్2(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. 'వికసిత్ భారత్' సంకల్పాన్ని సాకారం చేయడంలో భాగంగా.. మిగతా 2లో..

### తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

**ఆర్ అండ్ బిలో 222 ఖాళీ ఇంజనీర్ల భర్తీ**
**నోటిఫికేషన్ ఇచ్చిన టిజి పబ్లిక్ సర్వీస్ కమిషన్**

హైదరాబాద్: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరో కీలక నోటిఫికేషన్ విడుదల చేసింది. మిగతా 2లో..

### సంక్షేమం నుంచి సంక్షోభంలోకి

# తెలంగాణ

### పుష్కర తెలంగాణ కాస్తా ముష్కర తెలంగాణ

### తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ నేత కేటీఆర్



హైదరాబాద్,జూన్2(ప్రజాజ్యోతి): తెలంగాణ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, బీఆర్ఎస్ నేతలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు తెలంగాణ కళాకారులకు కేటీఆర్ సన్మానం చేశారు.అనంతరం పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన.. రాష్ట్రంలోని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఒకప్పుడు అభివృద్ధి, సంక్షేమానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలోకి నెట్టబడిందని అన్నారు. తెలంగాణ మిగతా 12లో..

### జనసేన పుట్టిందే తెలంగాణలో

- అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది
- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చకున్నా
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం
- ఎవరి తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ



హైదరాబాద్,జూన్2(ప్రజాజ్యోతి): తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని మిగతా 2లో..

### బీజేపీకి సింగం అన్నామలై గుడ్‌బై!

- తదుపరి కొత్త పార్టీ ఏర్పాటుపై దృష్టి
- సొంత పార్టీతో ఉపఎన్నికల్లో పోటీ!!

కోయంబత్తూరు, జూన్ 2(ప్రజాజ్యోతి): తమిళనాడు రాజకీయాల్లో సంచలన మార్పు చోటుచేసుకుంది. దేశవ్యాప్తంగా ఎంతో క్రేజ్ సంపాదించుకున్న ఐపీఎస్ మాజీ అధికారి, తమిళనాడు బీజేపీ మాజీ అధ్యక్షుడు కే. అన్నామలై ఆ పార్టీకి రాజీనామా చేశారు. దిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు



మిగతా 12లో..

### సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన

**పంటల వైవిధ్యంపై గ్రామసభల్లో రైతులకు సూచన**

**కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్**

హైదరాబాద్,జూన్2(ప్రజాజ్యోతి): ఓటరు జాబితా పక్రియలో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు కలెక్టర్లను ఆదేశించారు. 'సర్' పక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ నెల 4, 6, 9, 10 తేదీల్లో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన వివరించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై కలెక్టర్లలో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మిగతా 2లో..



### 91 మంది ఖైదీలకు ప్రభుత్వం క్షమాభిక్ష

**వారి ఉపాధికి తోడ్పాటు అందిస్తామన్న జైళ్లశాఖ డిజి**

హైదరాబాద్,జూన్2(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం 91 మంది ఖైదీలకు క్షమాభిక్ష మంజూరు చేసింది. దీంతో ప్రకటించిన ఖైదీలు జైళ్ల నుంచి విడుదల కానున్నారు. ఈ విషయాన్ని తెలంగాణ జైళ్ల శాఖ

# సంపాదకీయం

## పెట్రోల్ రేషనింగ్ పెడితేనే మేలు !

చమురు మంటలు చల్లారేలా లేవు. ఇప్పటికే వరుసగా నాలుగుసార్లు పెట్రో ధరలను పెంచేశారు. వాణిజ్య సిలిండర్ ధరలు అమాంతంగా పైకి ఎగబాకాయి. పెట్రో సంక్షోభం ఇంకెన్నాళ్లో తెలియదు. అంతర్జాతీయం గా ముడి చమురు ధరలు పెరగడంతో భారత్ లాంటి దేశాలకు గుదిబండగా మారింది. ధరల దాడి ఇప్పట్లో ఆగేలా లేదు. పొదుపు మంత్రం పాటించిన ప్రధాని మోడీ అన్నింటా విఫలం అవుతోంది. పొదుపు ప్రభుత్వంలో కానరావడం లేదు. ధరలను అదుపు చేసే చిత్తశుద్ధి కనిపించడం లేదు. పెట్రో ధరలతో అన్ని వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ఉప్పులు, పప్పులు మొదలుకుని అన్నీ పెరుగుతున్నాయి. వంటనూనెల ధరలు సలసల కాగుతున్నాయి. వీటిపై సమీక్షించాల్సిన కేంద్రం మిన్నకుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగినా, వాటి డిమాండ్ తగ్గడం లేదు. ఎందుకంటే ప్రతి ఒక్కరికీ పెట్రో, డీజిల్, గ్యాస్ అనివార్యం అయ్యింది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగడంతో వినియోగదారులు వేరే సరుకుల కొనుగోలు తగ్గించి పెట్రో ఉత్పత్తులను కొనుగోలు చేస్తారు. అందుచేత పెట్రో ఉత్పత్తుల ధరలు పెరిగి నప్పుడు వాటి డిమాండ్ తగ్గకపోగా ఇతర సరుకుల డిమాండ్ పడిపోతుంది. దాని ఫలితంగా ఆర్థిక వ్యవస్థ మాంద్యం దిశగా అడుగులు వేస్తుంది. చమురు ఉత్పత్తుల సరఫరా ఎంతగా తగ్గితే అంతగా వాటి ధరలు పెరుగుతాయి. తగ్గిపోయిన సరఫరాకు తగ్గట్టు వాటి డిమాండ్ తగ్గిపోవాలంటే అంత ఎక్కువగా వాటి ధరలు పెరగాలి. అప్పుడు ఆర్థిక వ్యవస్థ అంత తీవ్రంగా మాంద్యంలో కూరుకుపోతుంది. దీనిపై ఆర్‌బిఐ గానీ, కేంద్రం కానీ సమీక్షించి చర్యలకు ఉపక్రమించడం లేదు. పశ్చిమాసియాలో సాగుతున్న యుద్ధంతో ప్రపంచ ముడి చమురు ధరలు బ్యారెల్‌కు 100 డాలర్ల మార్కు దాటేసింది. ప్రజలపైకి పెరిగిన చమురు భారాలను నెట్టడం అనివార్యంగా అనుసరిస్తున్నారు. ధరలు పెంయడం మినహా మిగతా చర్యలపై కేంద్రంలోని ఏ పాలకులు ఆలోచన చేయడం లేదు. దేశ ఆర్థిక వ్యవస్థ గురించి వారి అవగాహన రాహిత్యం ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవాలి. చమురు ధరలు పెరగడం అనేది దాని సరఫరా తగ్గినందువలన సంభవించేది కాదు. నిజానికి ఇప్పుడు ఒకవైపు యుద్ధం కొనసాగుతున్నా, చమురు నిల్వలు సరఫరాను కొనసాగించగల స్థాయిలోనే ఉన్నాయి. చమురు నిల్వలకు కొరత ఏర్పడబోతుందన్న అంచనాలతో ధరలు పెంచేస్తున్నారు. సరఫరా తగ్గడం, అంతర్‌ఆజతీయంగా బ్యారెల్ ధరలు పెరగడంతో ఆ భారం ప్రజలపై నెట్టేస్తున్నారు. వాస్తవానికి ఆర్థిక మాంద్యం వల్లే చమురు సరఫరాకు, డిమాండ్‌కు మధ్య సమతూకం ఏర్పడుతుంది. పెట్రో కొరత ఏర్పడినప్పుడు విచ్చలవిడి వినయోగాన్ని అదుపు చేయాలి. ప్రధానంగా సంపన్న వర్గాల వినియోగాన్ని నియంత్రించాలి. చమురు దిగుమతులు తగ్గినప్పుడు ఆ ప్రభావం వలన వినిమయం కూడా తగ్గిపోయి, ప్రత్యామ్నాయాల వైపు దృష్టి మళ్ళి దేశీయ ఉత్పత్తుల కోసం డిమాండ్ పెరుగుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ మీద ఈ విధానం ప్రభావం చూపుతుంది. ప్రపంచవ్యాప్తంగా చమురు ధరలు పెరిగినప్పుడు దేశీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచకపోతే ఆ పెట్రో ఉత్పత్తులను దేశీయంగా ఉత్పత్తి చేసేవారు. పంపిణీ చేసేవారు నష్టపోతారు. ఆ నష్టాన్ని ప్రభుత్వం సబ్సిడీ ద్వారా భరించవచ్చు. అప్పుడు చమురు దిగుమతులకు మనం డాలర్ల రూపంలో చెల్లించవలసినది 8 శాతం పెరుగుతుంది. పెట్రో ఉత్పత్తుల రేషనింగ్ ద్వారా సంపన్నుల వినిమయాన్ని అదుపు చేస్తే అప్పుడు వారి వినిమయం వేరే ఉత్పత్తులవైపు మరలుతుంది. ఉపాధి కూడా పెరగవచ్చు. అంతే కాదు, శ్రామిక ప్రజల కొనుగోలు శక్తి, జీవన ప్రమాణాలు పడిపోకుండా నిలబడతాయి. కేవలం సంపన్నుల వినిమయాన్ని మాత్రమే రేషనింగ్ ద్వారా అదుపు చేస్తే దానివల్లే పెట్రో వినిమయం అవసరమైన మోతాదు మేరకు తగ్గిపోతుందని కూడా చెప్పలేము. ఇది అందరికీ వర్తించాలి. ఇక్కడ మోడీ ప్రకటించిన పొదుపును అందరూ పాటించేలా తప్పనిసరి చేయాలి. పెట్రో ఉత్పత్తుల ధరలను పెంచడం గాని, తద్వారా కోట్లాదిమంది ప్రజల మీద భారాలను మోపడం కాని, దేశ ఆర్థిక వ్యవస్థలో మాంద్యం పెరగడానికి దోహదపడుతుంది. పెట్రో ఉత్పత్తుల ధరలు పెరగడంతో, తక్కిన ఉత్పత్తుల వినియోగం బాగా తగ్గిపోయింది. పైగా వినియోగదారులే పెట్రో ధరల పెంపు భారాన్ని కూడా భరించవలసి వచ్చింది. దాంతో సర్వత్రా ద్రవ్యోల్బణ పరిస్థితులు నెలకొన్నాయి. ఢిల్లీలో కాలుష్యాన్ని కంట్రోల్ చేయడానికి వాహనాలపై ఆంక్షలు విధించారు. ఇప్పుడు పెట్రోల్ కోసం కూడా ఇలా అంక్షలు విధించి ప్రజలను భాగస్వాములను చేయాలి. తగిన పద్ధతిలో కట్టుదిట్టంగా దానిని అమలు చేయడం సాధ్యమే. ఇలా చయడంతో పాటు, కాలర్ల అమ్మకాలనపైనా ఆంక్షలు విధించాలి. దీంతో పెట్రో ఆదాతో పాటు, కాలుష్యం కూడా తగ్గగలదు. ఎన్నో ప్రత్యమ్నాయ పద్దతులను అధ్యయనం చేయాల్సి ఉంది. అప్పుడే ధరల భారాన్ని ప్రజలపై పడకుండా చూడవచ్చు. నిల్వలు కరిగిపోకుండా చేయవచ్చు.

## ధైర్యానికి, సంకల్పానికి, పోరాట స్ఫూర్తికి తెలంగాణ ప్రతీక

**మొదటిపేజీ తరువాయి..**

పంచుకున్నారు. 'తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలంగాణ ప్రజలు తమ సృజనాత్మకతకు, వ్యాపార దృక్పథానికి ప్రసిద్ధులు. ఈ రాష్ట్రం ధైర్యానికి, సంకల్పానికి,పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచిన గొప్ప చరిత్ర, వైభవోపేతమైన సంస్కృతిని కలిగి ఉంది. వికసిత భారత్ అనే మన స్వప్నాన్ని సాకారం చేసే దిశగా తెలంగాణ అభివృద్ధి ప్రస్థానానికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందించడానికి కట్టుబడి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మంచి ఆరోగ్యం, సుఖసంతోషాలూ, విజయాలూ కలగాలని ప్రార్థిస్తున్నాను' అంటూ మోదీ తన సందేశంలో పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా తెలంగాణ ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజల ఉత్సాహభరితమైన సంస్కృతి, వారి అద్భుతమైన పారిశ్రామిక స్ఫూర్తితో రాష్ట్రం రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నతమైన ప్రగతి శిఖరాలను, సంపదను సాధించి.. దేశ కీర్తి ప్రతిష్టలను మరింత ఇనుమడింపజేయాలని ఆయన ఆకాంక్షించారు. 2014 జూన్ 2న ఆంధ్రప్రదేశ్ వాయువ్య ప్రాంతం నుండి విడిపోయి, సుదీర్ఘ ప్రజాస్వామ్య పోరాటాల ఫలితంగా భారతదేశంలో సరికొత్త రాష్ట్రంగా తెలంగాణ అవతరించిన సంగతిని ఈ సందర్భంగా జాతీయ మీడియా గుర్తుచేసింది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. విశిష్టమైన సంస్కృతి, అద్భుతమైన పారిశ్రామిక నైపుణ్యంతో దేశ గమనంలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ రాష్ట్రం మరిన్ని ప్రగతి శిఖరాలను అధిరోహిస్తూ, భారతదేశ కీర్తి ప్రతిష్టలను మరింత గొప్పస్థాయికి తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను. జై తెలంగాణ!' అంటూ ముగించారు.

## 91 మంది ఖైదీలకు ప్రభుత్వం క్షమాభిక్ష

**మొదటిపేజీ తరువాయి..**

డీజీ సౌమ్యా మిశ్రా వెల్లడించారు. విడుదలవుతున్న ఖైదీలు సమాజంలో కొత్త జీవితాన్ని ప్రారంభించాలని, మళ్లీ జైలు బాట పట్టకుండా బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆమె సూచించారు. విడుదల అవుతున్న వారిలో 85 మంది పురుషులు, ఆరుగురు మహిళలు ఉన్నారు. వీరిలో 38 మంది జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంకుల్లో పనిచేయడానికి ఆసక్తి చూపినట్లు డీజీ తెలిపారు. వారికి వెంటనే నియామక పత్రాలు అందజేయనున్నట్లు చెప్పారు. మిగిలిన 53 మంది వ్యవసాయం, స్వయం ఉపాధి రంగాల్లో స్థిరపడాలని నిర్ణయించుకున్నారని, వారికి కూడా అవసరమైన సహకారం అందిస్తామని వెల్లడించారు. అలాగే విడుదల అవుతున్న మహిళా ఖైదీల్లో నలుగురికి కుట్టు మిషన్లు అందజేసి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు.

# తెలంగాణ కోటి రత్నాలవీణ

**మొదటిపేజీ తరువాయి..**

చేపట్టిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల హితం కోసం నిరంతరం శ్రమిస్తున్నామని, తమది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే ప్రభుత్వం అన్నారు. గత 30 నెలల తమ పాలనలో ప్రజా సంకల్పాన్ని నిజం చేయడంలో విజయవంతం అయినట్లు పేర్కొన్నారు. తెలంగాణ విజన్–2047 లక్ష్యాన్ని సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దుతామని ఈ వేదికగా హామీ ఇచ్చారు. ఎలాంటి న్యాయపరమైన సమస్యలు లేకుండా, అత్యంత పారదర్శకంగా ఇప్పటివరకు 67 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామన్నారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త అందించారు. ఈ నెలలోనే టీజీపీఎస్సీ ద్వారా ఇంజినీరింగ్, పీసీబీ, అటవీశాఖ, టౌన్‌ప్లానింగ్, విద్యాశాఖల్లో ఖాళీలకు ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేస్తామని ప్రకటించారు. ఉద్యోగాల నోటిఫికేషన్ల జారీ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, విద్యా రంగంలో భాగంగా ఇప్పటికే 1,362 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ–ప్రైమరీ క్లాసులు ప్రారంభించామన్నారు. ఈ ఏడాది నుంచి అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఉదయం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నామని, త్వరలోనే జూనియర్ కాలేజీల విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. పేదలకు సొంతింటి కలను సాకారం చేయడం తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అద్దె ఇళ్ల బాధలు, కష్టాల నుండి పేదలకు విముక్తి కలిగించేందుకు గత 13 నెలల కాలంలో 1.25 లక్షల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించగా, ఇందుకోసం రూ.22 వేల కోట్లు ఖర్చు చేశామని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మరో 3.50 లక్షల ఇళ్లను మంజూరు చేయగా, ఈసారి క్యూఆర్ పరిధిలో లక్ష ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తామని చెప్పారు. కొత్త రేషన్‌కార్డులను కూడా పంపిణీ చేసి ప్రజల సమస్యలకు పరిష్కారం చూపామన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ఈ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం వెల్లడించారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం సహించదన్న రేవంత్, ప్రభుత్వం అంటే నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదని స్పష్టం చేశారు. తమది ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వమన్న సీఎం, గత 30 నెలల్లో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడంలో విజయవంతం అయ్యామన్నారు. తెలంగాణ విజన్–2047 లక్ష్యం సాధించే దిశగా వెళ్తున్నామని స్పష్టం చేశారు. రైతులను వ్యవసాయ పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలని ఆశాభావం వ్యక్తం చేశారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం తెలిపారు. జలయజ్ఞంలో చేపట్టిన ప్రాజెక్టులు పదేళ్లకు పైగా పెండింగ్‌లో ఉన్నాయని, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి మళ్లీ కృషి చేస్తున్నామని చెప్పారు. రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని సీఎం ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు. ఒకేసారి రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తి చేశామని సీఎం తెలిపారు. తొలి ఏడాదిలోనే రైతుల ఖాతాల్లో రూ.22 వేల కోట్లు జమ చేసినట్లు చెప్పారు. రైతుల పంటలు చివరి గింజ వరకు కొనేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే రైతుల ఖాతాల్లో ధాన్యం డబ్బు రూ.11,300 కోట్లు జమ చేశామని తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా చేసేందుకు ప్రణాళికలు వేస్తున్నట్లు రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళా సంఘాలకు రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు ఇచ్చామని చెప్పారు. తెలంగాణ మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు రూ.10 వేల కోట్లు ఆదా చేసుకున్నారన్న ముఖ్యమంత్రి, 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. రెండున్నరేళ్లలో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించాం. రాష్ట్రంలో రైతుల్ని పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తున్నాం. గత ప్రభుత్వం లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిపోయింది. మరమ్మతులు చేయించే భారం ప్రభుత్వంపై పడింది. ఉద్యోగాల భర్తీ ప్రక్రియను విజయవంతంగా చేపట్టాం. రికార్డు సమయంలో 67,763 పోస్టులను భర్తీ చేశాం. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ద్వారా విద్యా వ్యవస్థ మరి బలోపేతం కానుంది. పేదలను అద్దె బాధలనుంచి విముక్తి చేయాలని నిర్ణయం తీసుకున్నామని అన్నారు.

కాగా.. తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది. సీఎం రేవంత్ రెడ్డి ముందుగా అసెంబ్లీ సమీపంలోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించారు. అనంతరం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు జాతీయ జెండా ఆవిష్కరించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాత్రి వేళల్లో హైదరాబాద్‌లోని సచివాలయం, అసెంబ్లీ భవనాలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో భాగంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఖమ్మంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తొలి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి, రూ.22 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. 53.90 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నామని గుర్తుచేశారు. హనుమకొండలో అమరవీరుల స్థూపానికి రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వద్ద నివాళి అర్పించి జెండాను ఆవిష్కరించారు. నల్గొండ క్లాక్ టవర్ కూడలి వద్ద అమరవీరుల స్థూపానికి రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాళి అర్పించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంతాచారి విగ్రహానికి పుష్పాలతో నివాళి అర్పించారు. అనంతరం పోలీసు పరేడ్ మైదానంలో జాతీయపతాకావిష్కరణ చేశారు. నల్గొండలోని కలెక్టరేట్ లో ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అమరవీరుల త్యాగ ఫలితమే మన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమని తెలిపారు. తెలంగాణ చరిత్ర గురించి మాట్లాడాలంటే నల్గొండ ప్రస్తావన లేకుండా ఒక్క పేజీ కూడా ముందుకు సాగదన్నారు. నల్గొండ కేవలం జిల్లా కాదని విప్లవాల పురిటి గడ్డ, అన్యాయంపై తిరగబడ్డ వీరుల అడ్డా అని వెంకట్‌రెడ్డి చెప్పారు. నా భూమి జోలికొస్తే ఆ భూమిలోనే నీ గోరి కడతాం అని దొరల గుండెల్లో వణుకు పుట్టించిందన్నారు. నల్గొండ గడ్డ మన పిల్లలు లాఠీ దెబ్బలు తింటే, శ్రీకాంతాచారి తన ప్రాణాన్ని త్యాగం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేదని అన్నారు. తానెప్పుడూ పదవుల కోసం ఆశపడలేదని పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్ష నెరవేరకపోతే ఈ పదవులు ఎందుకని నాడు మంత్రి పదవిని విసిరికొట్టి ఉద్యమంలోకి దిగిన చరిత్ర తనదన్నారు.

## జనసేన పుట్టిందే తెలంగాణలో

**మొదటిపేజీ తరువాయి..**

పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి కోట్ల రూపాయిలు విరాళంగా ఇచ్చామన్నారు. మీ తాటాకు చప్పుళ్లకు జనసేన పార్టీ భయపడదన్నారు. భయపడేవాడినే అయితే పార్టీ పెడతానా? అని ప్రశ్నించారు. తెలంగాణకు ద్రోహం జరిగితే మొట్టమొదట గొంతులేపేది జనసేన పార్టీనే అని స్పష్టం చేశారు. ఏం చేసినా ఓట్ల కోసం కాదు.. తనకు తెలంగాణపై ప్రేమ, మమకారం ఉన్నాయన్నారు. గుంటూరులో టీఆర్ఎస్ కార్యాలయం పెడితే స్వాగతించామని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు.. ఇక్కడ ఏమైనా చేస్తే తాను సీఎం అయిపోతానా? అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. తెలంగాణను తానెప్పుడు అవమానించానని ఆయన స్థానిక నేతలను ప్రశ్నించారు. తన పీక కోసినా కూడా భయపడేది లేదన్నారు. తనకు రెచ్చగొట్టడం ఇష్టం లేదని తెలిపారు. తనను ఎన్ని తిట్టినా పట్టించుకోనన్నారు. తెలంగాణలో ఉపాధి లేకపోతే తాను కారణమా? అని రాజకీయ పార్టీల నాయకులను ఆయన సూటిగా నిలదీశారు. మద్రాస్‌లో ఉన్న చిత్రపరిశ్రమ ఇక్కడికి ఎలా వచ్చిందన్నారు. ఆంధ్రా వాళ్లను తిడుతుంటే వాళ్లు ఇక్కడెలా ఉంటారన్నారు. ఇంకెంతకాలం ఆంధ్రావాళ్లను తిడుతూ కాలక్షేపం చేస్తారంటూ తెలంగాణలోని నాయకులకు ఆయన సూటిగా ప్రశ్నించారు. సడెన్‌గా ఇక్కడికి రావొద్దంటే ఎలా అని ఆయన ప్రశ్నించారు. తెలంగాణలో ఏపీ కాంట్రాక్టర్లు బాగానే ఉన్నారన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై తనకు గౌరవం ఉందన్నారు. తాను చెరువును కబ్జా చేశానని కొందరు అంటున్నారని.. అలా చేస్తే తనను ఇక్కడ ఉండనిస్తారా? అని ఆయన సూటిగా నిలదీశారు. తన ఫామ్‌హౌస్ కబ్జా అని తేలిస్తే.. దానిని రాష్ట్ర ప్రభుత్వానికే రాసిస్తానన్నారు. గద్దర్‌తో తనకు చాలా సాన్నిహిత్యం ఉందని గుర్తు చేసుకున్నారు. రాజకీయాల్లోకి రాకముందే తనకు గద్దర్ తెలుసునన్నారు. గద్దర్ ఒంట్లో బుల్లెట్లు దిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని రాజకీయ పార్టీల నేతలను పవన్ కల్యాణ్ సూటిగా ప్రశ్నించారు. గద్దర్ తమ పార్టీ కార్యాలయానికి వచ్చేవారని గుర్తు చేశారు. గద్దర్ బతికున్నప్పుడు మీరంతా ఎక్కడున్నారు? అంటూ తనను ప్రశ్నిస్తున్న నేతలకు పవన్ కల్యాణ్ చురకలంటించారు. తెలంగాణ పోరాట స్ఫూర్తితో ఉత్తేజం పొందామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతమైనదన్నారు. తెలంగాణపై తనకు కొత్తగా వచ్చిన ప్రేమ కాదని పేర్కొన్నారు. 13వ ఏట అడుగుపెడుతున్న తెలంగాణకు శుభాకాంక్షలు తెలిపారు. లక్ష మందికిపైగా జనసేన నాయకులు, సైనికులు ఉన్న.. తెలంగాణలో కేడర్ తరపున ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారు. తెలంగాణలో జనసేన పార్టీ పుట్టిందని గుర్తు చేశారు. ఇక్కడి నాయకులంతా 2007–08 నుంచి.. అప్పటి యువరాజ్యంలో సభ్యులని వివరించారు. తెలంగాణ నలుమూలలా పెరిగిన వాడిని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. తెలంగాణ బాగుండాలనే ఎప్పుడూ కోరుకున్నానని తెలిపారు. తన సినిమాల్లో తెలంగాణ స్ఫూర్తి కనిపిస్తుందని చెప్పారు. ఆదిలాబాద్ తాండాల్లో గడిపిన వాడిని.. ఆ తాండాల్లో దాహార్తి తీర్చిన వాడినని ఏపీ డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ విభజన తీరుకు తాము వ్యతిరేకమన్నారు. పార్లమెంట్ తలుపులు మూసి రాష్ట్ర విభజించిన తీరును ప్రశ్నించామని చెప్పారు. తనకు వారాహి యాత్రకు అనుమతి ఇచ్చింది తెలంగాణ అని వ్యాఖ్యానించారు. వైసీపీ తనను ఆంధ్రప్రదేశ్‌లో అడుగుపెట్టనివ్వనంటే ఈ ప్రాంతం ఆదరించిందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఆంధప్రదేశ్‌లోనే తాను అధికారం కోరుకోలే దన్నారు. అలాంటిది తెలంగాణలో ఎందుకు కోరుకుంటానని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలు, నాయకులకు ఆంధ్రప్రదేశ్‌పై విద్వేషం లేదన్నారు. విద్వేషం చూపించి ఉంటే ఆ రాష్ట్ర ప్రజలు ఇక్కడ తిరిగేవారు కాదని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో తనకేం పని కొందరు ప్రశ్నిస్తున్నారన్నారు.

## జూన్ 4న కేరళలోకి నైరుతి రుతుపవనాలు

**మొదటిపేజీ తరువాయి..**

వాతావరణ శాఖ తాజా అంచనాల ప్రకారం జూన్ 4న కేరళ తీరాన్ని రుతుపవనాలు తాకే అవకాశం ఉంది. దీంతో దేశంలో అధికారికంగా వర్షాకాలం ప్రారంభం కానుంది. రుతుపవనాల రాకతో దక్షిణ భారత రాష్ట్రాల్లో వచ్చే ఆరు నుంచి ఏడు రోజుల పాటు విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా కేరళలో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో 7 సెంటీమీటర్ల నుంచి 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అరేబియా సముద్రం మీదుగా తేమతో కూడిన గాలులు బలపడుతుండటంతో రుతుపవనాల కదలిక వేగవంతమవుతోంది. దీని ప్రభావంతో కేరళతో పాటు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశముందని హెచ్చరించింది. అయితే రుతుపవనాల ప్రారంభంతో పాటు పలు ప్రాంతాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు కూడా ఏర్పడే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దేశంలోని వాయువ్య, మధ్య, తూర్పు ప్రాంతాలతో పాటు దక్షిణ ద్వీపకల్ప ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈదురుగాలుల వేగం గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వరకు ఉండవచ్చని అంచనా వేసింది. దీంతో విద్యుత్ స్తంభాలు, తాత్కాలిక నిర్మాణాలు, వ్యవసాయ పంటలకు నష్టం కలిగే అవకాశం ఉందని పేర్కొంది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారుల సూచనలు పాటించాలని సూచించింది. ఉత్తరాదిలోని ఢిల్లీ– ఎన్‌సీఆర్, రాజస్థాన్, పంజాబ్, హరియాణా రాష్ట్రాల్లో ఇటీవల నమోదైన తీవ్ర ఎండల నుంచి ఉపశమనం కొనసాగనుంది. ఆ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు, ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. గత కొన్ని రోజులుగా అక్కడ గరిష్ఠ ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టినట్లు తెలిపింది. అదేవిధంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ వంటి మధ్య భారత రాష్ట్రాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశాలు కనిపిస్తున్నాయి. తూర్పు భారతదేశంలోని బిహార్, ఝార్ఖండ్, బంగాల్‌లో రాష్ట్రాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, తొలుత మే 26నే నైరుతి రుతుపవనాలు కేరళను తాకవచ్చునని ఐఎండీ అంచనా వేసింది. అయితే, ఆ అంచనాలను మే 29న సవరించి, తదుపరి వారంలో రావచ్చునని పేర్కొంది. మరోవైపు, వాతావరణంలో ఏర్పడిన ఎల్ నినో పరిస్థితుల వల్ల ఈసారి సాధారణం కంటే తక్కువ వర్షాలే కురుస్తాయని ఐఎండి అంచనా వేసింది. పసిఫిక్ మహా సముద్ర ప్రాంతంలో ఎల్ నినో పరిస్థితులు ఏర్పడుతున్నాయని, జూన్‌లో అవి బలహీనంగా ఉన్నా సెప్టెంబర్‌లో బలపడే అవకాశం ఉందని తెలిపింది.

## కారుణ్య నియామకాలకు కుమార్తెలూ అర్హులే

**మొదటిపేజీ తరువాయి..**

రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది. అలహాబాద్ హైకోర్టు తీర్పును కొట్టివేస్తూ, బాంబే హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. వివాహం కారణంగా అర్హత ఉన్న కూతురికి సామాజిక సంక్షేమ ప్రయోజనాలు లేకుండా చేయడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. యూపీకి చెందిన ఒక వివాహిత మహిళ తన తల్లి మరణం తర్వాత రేషన్ షాప్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయగా, 'వివాహిత కూతురు' అనే కారణంతో నిరాకరించారు. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు యూపీ అధికారులను నాలుగు వారాల్లో లైసెన్స్ ఇవ్వాలని ఆదేశించింది.

## సర్ ప్రక్రియపై ప్రజల్లో అవగాహన

**మొదటిపేజీ తరువాయి..**

రాష్ట్రంలో పంటల వైవిధ్యతపై రైతుల్లో అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్యం, వ్యర్థాల నిర్వహణ, పర్యావరణంపైనా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామసభల్లో పంటల వైవిధ్యీకరణపై రైతులకు సూచనలు చేయాలన్నారు. వర్షాకాల సన్నద్ధతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నీటి నిల్వల నివారణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు. మొక్కలు నాటడం, పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంచాలని చెప్పారు. ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలను ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజాప్రతినిధులు, ఎస్‌హెచ్‌జీ సభ్యుల భాగస్వామ్యంతో గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్లకు సీఎస్ రామకృష్ణారావు సూచనలు చేశారు.



## తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త

**మొదటిపేజీ తరువాయి..**

ముఖ్యంగా ఇంజనీరింగ్ విద్యార్హత కలిగిన అభ్యర్థులకు ఇది మంచి అవకాశంగా మారనుంది. రోడ్లు, భవనాల శాఖలో మొత్తం 222 ఖాళీల భర్తీకి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ నోటిఫికేషన్‌లో భాగంగా 49 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టులు, 19 ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులను భర్తీ చేయనున్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి జూన్ 18 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎఇఇ పోస్టులకు జూలై 13 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండగా, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్ పోస్టులకు జూలై 15 వరకు గడువు కల్పించారు. అభ్యర్థులు అధికారిక నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, వయోపరిమితి, ఇతర నిబంధనలను పరిశీలించి దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. నియామక పక్రియలో భాగంగా రాత పరీక్షలను ఆగస్టు 10 నుంచి 17 వరకు నిర్వహించనున్నారు. పరీక్షల్లో ప్రతిభ కనబర్చిన అభ్యర్థులను తుది ఎంపికకు పరిగణలోకి తీసుకుంటారు. పూర్తి వివరాల కోసం అభ్యర్థులు కమిషన్ అధికారిక నోటిఫికేషన్‌ను పరిశీలించాలని సూచిస్తున్నారు.

**PUBLIC NOTICE**

This is to inform the general public at large that my client Mahesh S/o Vallabh Bhai Rajiwadia, R/o Village & Mandal; Indervelly, Dist. Adilabad, that my client is owner of Plot No. 7, in Sy. No. 44 & 43, situated at Village, G.P. & Mandal Mavala, Dist. Adilabad.

That link document No. 1188/1985 has been lost.

If anyone has any claim, right, title or interest of any kind in the said property, they may contact the undersigned within 7 days of the publication of this Notice, with all documents of claim and title.

If anyone finds the above document kindly handover to undersigned.

If anyone got/found the above document No. 1188/1985, they shall handover it to my client or can hand over to the address below.

If no objection is received within 7 days, and if any claim and objection arise, it shall be deemed to have been waived.

Dt: 02-06-2026

**Bipin Kumar Patel**
Advocate,
Adarsh Building,
N.H.No.44, Adilabad
**Cell: 9440005500**

## కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్రావిర్భావ వేడుకలు





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, (ప్రజాజ్యోతి) :** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాల యంలో మంగళవారం ఉదయం, తెలంగాణ 13 వ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా క్యాంపు కార్యాలయంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జాతీయ పతాకం ఆవిష్కరించి, జాతీయ గీతపాలన చేశారు. పలువురు పాఠశా లల విద్యార్థులకు ఈ సందర్భంగా కలెక్టర్ బహుమతులు పంచి, మిఠాయిలు అందించారు. అందరికీ రాష్ట్ర ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసు అధికారులు, సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ,రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు.అంతకు ముందు జిల్లా పోలీసు కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, జిల్లా పోలీస్ ఏ.ఆర్ హెడ్ క్వార్టర్స్ లో ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్ (అడ్మిన్) జాతీయ పథకాన్ని ఎగుర వేశారు. ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, నిర్మల్ డి ఎస్పీ శ్రీనివాస్, భైంసా ఏఎస్పీ సాయి కిరణ్ ఐపీఎస్, ఇన్స్పెక్టర్లు,ఆర్ ఐ లు,ఎస్సైలు, ఆర్.ఎస్.ఐ లు,పోలీసు సిబ్బంది, డి.పి.ఓ సిబ్బంది,హోం గార్డులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్

**- సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది**




**ఖానాపూర్ జూన్ 2 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూర్ మండలం కుమ్మరితాండా లో ఐదు ఇందిరమ్మ ఇండ్లను నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రారంభింపజేసి స్వీట్లు పంచి, లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని పేదవారి సొంతింటి కల నెరవేరుతుందని ప్రజలు ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. లబ్ధిదారు ఎమ్మెల్యేకి శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కుమ్మరితాండ నాయక్ రంజిత్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కుమ్మరితండ సర్పంచ్, గ్రామస్తులు హౌసింగ్ ఏఈ,అధికారులు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు మజ్జిగ పంపిణీ



**మంచిర్యాల ప్రతినిధి జూన్2 (ప్రజాజ్యోతి) :** లక్షెట్టిపేట మండలం అంకతిపల్లి గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ,బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేతృత్వంలో సాగిన ఉద్యమం, అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను ఈసందర్భంగా స్మరించుకున్నారు.ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ సుధాకర్,మాజీ ఉపసర్పంచ్ రఫిక్,వార్డు సభ్యులు తిరుపతి, రమేశ్‌తో పాటు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు అజీజ్,కార్యకర్తలు పాల్గొన్నారు.తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా తెలంగాణ

# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ వేముల వీరేశం**







**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, (ప్రజాజ్యోతి) :** కలెక్టరేట్లో మంగళవారం ఉదయం 13వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ప్రభుత్వ విప్ వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. తర్వాత జాతీయ జెండాను ఎగురవేశారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వేడుకలలో భాగంగా, ప్రభుత్వ విప్ జిల్లా ప్రగతికి సంబంధించిన సందేశాన్ని శాఖల వారీగా చదివి వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా నిర్మల్ జిల్లా అద్భుత ప్రగతి సాధిస్తుందని వివరించారు. పేదలకు ఎన్నో రకాల పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. జిల్లా మరింత అభివృద్ధి సాధించేలా అధికారులు కృషి చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు మంజూరైన 74 కోట్ల 93 లక్షల రూపాయల చెక్కును, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కమిషన్ కు సంబంధించి 3 కోట్ల 94 లక్షల 91 వేల 512 రూపాయల చెక్కును అందించారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను పరిశీలించారు. ఈ వేడుకల్లో భాగంగా పలువురు విద్యార్థులచే ప్రదర్శించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేడుకల అనంతరం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ రాష్ట్రావతరణ వేడుకల్లో జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, ఏఎస్పీలు సాయికిరణ్, ఉపేంద్ర రెడ్డి, డిఎఫ్ఓ సుశాంత్ సుఖదేవ్ బోబడే, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు, జిల్లా ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నివాసానికి సీఎం రేవంత్ రెడ్డి

## మంచిర్యాల అభివృద్ధిపై కీలక చర్చ




**మంచిర్యాల, 2, జూన్ (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సోమవారం రాత్రి మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పర్యటన ముగింపు తర్వాత ముఖ్యమంత్రి నేరుగా హైదరాబాద్‌కు బయలుదేరుతారని అందరూ భావించినప్పటికీ, ఆయన అభిమానంగా ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని విందులో పాల్గొనడం రాజకీయ వర్గాల్లో ప్రత్యేక "ట్విస్ట్"గా భావిస్తున్నారు . సీఎం రాక సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, ఆయన కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో కలిసి ఆప్యాయంగా భోజనం చేసి కొంతసేపు మమేకమయ్యారు. నాయకత్వం మధ్య స్నేహభావం, ఆత్మీయ అనుబంధాన్ని ప్రతిబింబించే వాతావరణం ఈ సందర్భంగా కనిపించింది. విందు అనంతరం జరిగిన భేటీలో పూర్తిగా అభివృద్ధి అంశాలపై సుదీర్ఘ సమీక్ష జరిగింది. మంచిర్యాల నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, ప్రజా అవసరాలు, పెండింగ్ సమస్యలపై ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే మధ్య విస్తృతంగా చర్చ జరిగింది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ప్రధానంగా పట్టణ మౌలిక సదుపాయాల అభివృద్ధి, నిలిచిపోయిన అర్బన్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టుల వేగవంతం, రాష్ట్ర సంక్షేమ పథకాల సమర్థ అమలు, లబ్ధిదారులకు మరింత చేరువ, అలాగే స్థానిక అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కేటాయింపు వంటి అంశాలు చర్చకు వచ్చాయి. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి వివరించగా, వాటిపై సీఎం సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. మంచిర్యాల ప్రాంత సమగ్ర అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని తెలుస్తోంది .సీఎం పర్యటనలో భాగంగా, ఆయన ముందుగా హైదరాబాద్‌కు బయలుదేరుతారని అంచనా వేయగా, అనూహ్యంగా ఎమ్మెల్యే నివాసానికి చేరుకుని విందులో పాల్గొనడం ఈ పర్యటనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ పరిణామం స్థానికంగా రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళా నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రికి పూలమాలలతో ఘన స్వాగతం పలికారు. మాజీ డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ప్రేమ్ సాగర్ రావు సహా స్థానిక నాయకులు కూడా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా మంచిర్యాలకు రావడం, స్థానిక నాయకత్వంతో ఆత్మీయంగా మమేకం కావడం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన హైదరాబాద్‌కు బయలుదేరారు.

# సోషల్ మీడియానే అస్త్రంగా మలచుకోండి

**- డీసీసీ కన్వీనర్ గేడాం శ్రీధర్‌కు సీఎం రేవంత్ రెడ్డి హితవు - హెలిప్యాడ్‌లో సీఎంను కలిసి సన్మానం**




**ఆసిఫాబాద్ జూన్ 2 ప్రజా జ్యోతి :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల నిమిత్తం సోమవారం విచ్చేసిన ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని జిల్లా డీసీసీ సోషల్ మీడియా కన్వీనర్ గేడాం శ్రీధర్ హెలిప్యాడ్ వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ కండువా కప్పి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గేడాం శ్రీధర్‌తో సుమారు ఐదు నిమిషాల పాటు ఆప్యాయంగా ముచ్చటించారు. ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా పాత్ర చాలా కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విధానాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ పథకాలను సామాన్య ప్రజలకు అర్థమయ్యే రీతిలో సోషల్ మీడియా వేదికగా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. ప్రతిపక్షాల అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత సోషల్ మీడియా విభాగానిదేనని సీఎం స్పష్టం చేశారు. ఫేస్‌బుక్, ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్ వంటి అన్ని వేదికలను సమర్థవంతంగా వినియోగించుకొని పార్టీని మరింత బలోపేతం చేయాలని దిశానిర్దేశం చేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సోషల్ మీడియా కమిటీలను పటిష్ఠం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి సూచనలతో తన బాధ్యత మరింత పెరిగిందని, రెట్టింపు ఉత్సాహంతో పార్టీ కోసం పనిచేస్తానని గేడాం శ్రీధర్ ఈ సందర్భంగా తెలిపారు. "సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రతి ఇంటికీ చేర్చడమే నా ప్రథమ కర్తవ్యం. లబ్ధిదారుల అనుభవాలను, గ్రౌండ్ లెవెల్ విజయగాథలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తాను" అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## అంతర్జాతీయ స్థాయికి సింగరేణి ఎదగడమే లక్ష్యం కావాలి






- **తెలంగాణ రాష్ట్రానికి గౌరవం తీసుకొనిరావాలి**
- **ప్రతీ ఒక్కరూ తమ తమ విధులను సమర్థంగా నిర్వహిస్తే కంపెనీ అభివృద్ధి సాధ్యం**
- **పోటీ మార్కెట్లో నిలబడడానికి అంకితభావంతో పనిచేయండి**
- **తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో సింగరేణి సంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి**

**మంచిర్యాల, 2,జూన్ (ప్రజా జ్యోతి) :** తెలంగాణలో ముఖ్యమైన కంపెనీగా ఉన్న సింగరేణి సంస్థను అంతర్జాతీయ స్థాయికి చేర్చడమే తెలంగాణ రాష్ట్రానికి మనం అందించే గౌరవం అని, ఆ దిశగా ప్రతీ ఒక్కరూ తమ తమ బాధ్యతలను అంకితభావంతో నిర్వహించాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పిలుపునిచ్చారు. హైదరాబాద్ సింగరేణి భవన్‌లో మంగళవారం జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్య అతిథిగా పాల్గొని సందేశం ఇచ్చారు. సింగరేణి సంస్థ తెలంగాణ రాష్ట్రానికే కాకుండా ఇతర రాష్ట్రాలకు కూడా విస్తరిస్తూ క్రమంగా అంతర్జాతీయ స్థాయికి విస్తరించడమే ధ్యేయంగా పనిచేయాలని ఆయన సూచించారు. అనేకమంది యువకులు, నాయకులు త్యాగాలు చేసిన ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతోందని, యువతకు ఉద్యోగ అవకాశాలు పెరిగాయని ఆయన అన్నారు. పోటీ మార్కెట్లో నిలబడాలంటే అంకితభావంతో పని చేయాలని, ఓపెన్ కాస్ట్ గనులు, భూగర్భ గనుల్లో యంత్రాలను పూర్తిస్థాయిలో వినియోగిస్తూ ఉత్పత్తి, ఉత్పాదకత పెంచాలని, నాణ్యతను మెరుగుపరచాలని ఆయన పిలుపునిచ్చారు. సభా కార్యక్రమానికి ముందు ఆయన తెలంగాణ తల్లి, అమరవీరుల స్థూపం, ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఎల్. శ్రీనివాస్ (ఏజీఎం పర్చేస్), వై. లక్ష్మీనారాయణ (ఎంవీ డ్రైవర్), డి. రుద్రమ్మ (ఔట్‌సోర్సింగ్ ఉద్యోగి) లను ముఖ్య అతిథులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ (పర్సనల్ మరియు ఫైనాన్స్) గౌతమ్ పోట్రు, జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మల్ జిల్లా బీజేపీ కార్యాలయంలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, జూన్ 2, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా బీజేపీ నిర్మల్ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో నిర్మల్ జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ నిర్మల్ ముఖ్య నేతలు, కౌన్సిలర్ లతో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా కార్యాలయంలో పతాకావిష్కరణ చేశారు. పతాకావిష్కరణ అనంతరం నాయకులుతెలంగాణ ఔనాథ్యాన్ని గురించి మాట్లాడారు. మన తెలంగాణ గొప్పతనాన్ని స్మరిస్తూ, రాష్ట్ర ఆత్మగౌరవం కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందడంలో కీర్తిశేషులు మాజీ ఎంపీ రమేష్ రాథోడ్ మొదటి ఓటు వేసి కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. అలాగే తెలంగాణ ప్రజల గుండెల్లో 'చిన్నమ్మ'గా నిలిచిన స్వర్గీయ సుష్మా స్వరాజ్ గారి సేవలను ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, ఇప్పటి కాంగ్రెస్ వైఫల్యాల వల్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదని , అమరవీరుల త్యాగాలకు అసలైన న్యాయం జరిగి, రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోవాలీ అంటే అది ఒక్క బీజేపీతోనే సాధ్యమని పేర్కొన్నారు.

## సోనియాగాంధీ చొరవతోనే ప్రత్యేక తెలంగాణ

**- గుడిహత్నూర్ సర్పంచ్ ఆడే షీలా**
**- సచివాలయంలో ఘనంగా ఆవిర్భావ వేడుకలు**



**గుడిహత్నూర్ జూన్ 02, (ప్రజా జ్యోతి):** అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ చొరవతోనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయిందని గుడిహత్నూర్ జీపీ సర్పంచ్ ఆడే షీలా అన్నారు. మంగళవారం స్తానిక గ్రామ సచివాల యంలో తెలంగాణ రాష్ట్ర ఆవి ర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ ఉద్య మంలో అమరులైన వారిని స్మరించుకుంటూ.. రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. సోనియా గాంధీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నటువంటి తీరు, అమరవీరుల యొక్క త్యాగాల గురించి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ లాందాడే నిఖిల్, గ్రామ పెద్దలు వామన్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాశీదాడే నాగనాథ్ అప్ప, మస్కే మహదేవ్, అంకతి రవి, ససానే మాధవ్, ఎంఐఎం పార్టీ మండల అధ్య క్షులు హర్షద్ ఖురేషి, కార్యదర్శి లక్ష్మణ్, గ్రామపంచా యతీ వార్డ్ సభ్యులు, కార్మికులు, గ్రామస్తులు తదిత రులు పాల్గొన్నారు.

## సీఎం ప్రసంగం జిల్లా ప్రజలకు నిరాశ మిగిల్చింది

**- వంతెనలు, వైద్యం, విద్యపై హామీలు లేవు : సీపీఎం నేత దుర్గం దినకర్**
**- జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రత్యేక దృష్టి సారించాలి**




**ఆసిఫాబాద్ జూన్ 2 ప్రజా జ్యోతి :** జిల్లాలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభానికి వచ్చిన ముఖ్యమంత్రి నిన్నటి బహిరంగ సభలో చేసిన ప్రసంగం జిల్లా ప్రజలను తీవ్ర నిరాశకు గురిచేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు దుర్గం దినకర్ విమర్శించారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

**వంతెనలు లేక నరకయాతన :** దశాబ్దాలుగా జిల్లాలో రోడ్లు, వంతెనలు లేక ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని తెలిపారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న గుండి బ్రిడ్జి నిర్మాణం ఏళ్ల తరబడి కొనసాగుతోందని, వర్షాకాలం వస్తే గ్రామస్తులు నాటు పడవలపై ప్రయాణించాల్సిన దుస్థితి నెలకొందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 15 కిలోమీటర్లు చుట్టూ తిరిగి రావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తుంపల్లి బ్రిడ్జి ఊసే లేదని, వర్షాలకు గ్రామాలు జనజీవనానికి దూరమవుతున్నాయని, గతేడాది నీటి ప్రవాహంలో ఓ బాలుడు కొట్టుకుపోయిన ఘటన జరిగిందని గుర్తుచేశారు. కెరమెరి మండలం లక్మాపూర్ బ్రిడ్జి లేకపోవడంతో గర్భిణులు, అత్యవసర రోగులు ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉందన్నారు.

**వైద్యం పేరుకే భవనాలు :** జిల్లా కేంద్ర ఆసుపత్రిలో పెద్ద భవనాలు ఉన్నా వైద్యం మాత్రం అందడం లేదని దుయ్యబట్టారు. లక్షల రూపాయల పరికరాలు నిరుపయోగంగా ఉన్నాయని, ఆసుపత్రి ప్రథమ చికిత్సకే పరిమితమై 'రెఫరల్ ఆసుపత్రి'గా మారిపోయిందని విమర్శించారు. మండల ఆసుపత్రుల్లో వైద్యుల కొరత తీవ్రంగా ఉందని, వెంటనే ఖాళీలు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

**అద్దె గదుల్లో విద్యాబోధన :**
జిల్లాలో విద్యార్థులు అద్దె భవనాల్లో, ఇరుకు గదుల్లో చదువుకోవాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. వర్షాకాలంలో తరగతి గదులు నీటితో నిండిపోతున్నాయని, విద్యార్థులు నిద్రపోయే పరిస్థితి కూడా లేదన్నారు. జిల్లా కేంద్రంలో ఐటీఐ కళాశాల మంజూరు చేయాలని, గతేడాది ప్రారంభించిన డీఈడీ కళాశాలలో నేటికీ ప్రవేశాలు లేవని పేర్కొన్నారు. వెనుకబడిన జిల్లాకు విద్య, వైద్యం, వంతెనలు, రహదారుల విషయంలో సీఎం భరోసా ఇస్తారని ఆశించామని, కానీ నిరాశే మిగిలిందని దినకర్ అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఇన్‌చార్జి మంత్రి ప్రత్యేక దృష్టి సారించి, ప్రజా సమస్యలు పరిష్కరించి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్, జూన్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ దరావత్ జానకి



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసు సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక బాధ్యతలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రజలకు మరింత చేరువై బాధ్యతాయుతంగా సేవలు అందించడం ప్రతి పోలీసు అధికారికి ముఖ్య కర్తవ్యమని సూచించారు.
మహిళల భద్రత, యువతలో చైతన్యం, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా సంక్షేమానికి పోలీసు శాఖ కట్టుబడి పనిచేస్తోందన్నారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, వర్టికల్ డీఎస్పీ బాలాజీ, ఏఓ రుక్మిణి భాయ్, ఆర్‌ఐలు కృష్ణయ్య, నగేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికీ చేరేలా ప్రభుత్వం కృషి

### - వనపర్తి తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూన్ 2 (ప్రజాజ్యోతి): రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికగా ప్రజలందరికీ పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం






వనపర్తి ఐడీఓసీ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు, సంక్షేమ పథకాల ఫలితాలు ప్రజలకు చేరుతున్నాయని చెప్పారు. జిల్లాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సుల నిర్వహణ, సోలార్ ప్రాజెక్టులు, పెట్రోల్ బంక్ ఏర్పాటుతో ఆర్థిక స్వావలంబనకు అవకాశం కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాలో 5,970 ఇళ్లు మంజూరు చేయగా, 1,063 ఇళ్లు పూర్తయ్యాయని తెలిపారు.
గృహజ్యోతి పథకం ద్వారా 84,906 కుటుంబాలు లబ్ధి పొందాయని చెప్పారు. రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, ధాన్య బోనస్ వంటి పథకాలతో రైతులకు అండగా నిలుస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఆరోగ్యం, విద్య, మౌలిక వసతుల అభివృద్ధికి కోట్ల రూపాయలతో ఆస్పత్రులు, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్‌లు, కోర్టు కాంప్లెక్స్ నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు, షీ టీమ్స్, సైబర్ క్రైమ్ విభాగం కీలకంగా పనిచేస్తున్నాయని చెప్పారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసి, తెలంగాణ అమరవీరుల కుటుంబ సభ్యులను సన్మానించారు. వివిధ శాఖల స్టాల్స్‌ను సందర్శించి సంక్షేమ పథకాల అమలును పరిశీలించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ సునీత రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## "తెలంగాణ రైజింగ్-2047తో మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి పథంలో దూసుకెళ్తాం" - మంత్రి జూపల్లి కృష్ణారావు

మహబూబ్‌నగర్, జూన్ 2 ( ప్రజా జ్యోతి బ్యూరో ) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి, ప్రజలను, అధికారులను, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.
తెలంగాణ రాష్ట్రం దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు, అమరుల త్యాగాల ఫలితంగానే ఏర్పడిందని మంత్రి పేర్కొన్నారు. 2014 జూన్ 2న అవతరించిన తెలంగాణ నేటితో 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటోందని, ఇది ప్రతి తెలంగాణ వాసి గర్వించాల్సిన రోజు అని అన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారులకు అభినందనలు తెలియజేస్తూ, అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో "తెలంగాణ రైజింగ్–2047" విజన్‌తో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన లక్ష్యాలతో ముందుకు సాగుతోందని చెప్పారు. గత ప్రభుత్వ ఆర్థిక విధ్వంసాన్ని సరిచేస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి పనిచేస్తున్నామని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న మంత్రి, అభయహస్తం పథకాల ద్వారా పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నామని అన్నారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో ఇప్పటివరకు 3.39 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసి రూ.163 కోట్లకు పైగా ఆదా చేసుకున్నారని వెల్లడించారు. గృహజ్యోతి పథకం ద్వారా 1.36 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం ద్వారా లక్షలాది మహిళలకు ఉపశమనం కల్పిస్తున్నామని చెప్పారు. చేయూత పింఛన్లు, ఇందిరా మహిళా శక్తి, స్త్రీనిధి రుణాలు, మహిళా క్యాంటీన్లు, మహిళా బస్సుల వంటి





కార్యక్రమాలు మహిళల ఆర్థిక సాధికారతకు దోహదపడుతున్నాయని వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద జిల్లాలో మొదటి విడతలో 11,035 ఇళ్లను మంజూరు చేశామని, వేలాది ఇళ్ల నిర్మాణాలు వేగంగా కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. రెండో విడతలో ప్రతి నియోజకవర్గానికి మరో 2 వేల ఇళ్లు మంజూరు చేసినట్లు చెప్పారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతు భరోసా, సన్నవడ్ల బోనస్, రైతు భీమా వంటి పథకాల ద్వారా రైతులకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నామని తెలిపారు. ఖరీఫ్ సీజన్‌లో వేలాది మంది రైతుల నుంచి లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేశామని పేర్కొన్నారు. భూ భారతి చట్టం–2025 ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపుతున్నామని, "భూ భారతి" పోర్టల్ ద్వారా పారదర్శక సేవలు అందిస్తున్నామని అన్నారు. ఉద్యాన, సూక్ష్మ సేద్య, ఆయిల్ పామ్ సాగుకు భారీ రాయితీలు అందిస్తున్నామని చెప్పారు. వైద్య రంగంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా వేలాది మందికి ఉచిత వైద్యం అందిస్తున్నామని, ప్రజలందరికీ డిజిటల్ హెల్త్ కార్డులు అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. విద్యారంగంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, త్వరలో మహబూబ్‌నగర్‌లో కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల కోసం జూన్ 12 నుంచి బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభిస్తున్నామని, వారానికి మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ పథకాల అమలులో ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో సాగు, తాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని మంత్రి వివరించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు గ్రామాలకు తాగునీరు సరఫరా చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో రహదారులు, కోర్టు భవనాలు, పర్యాటక ప్రాజెక్టులు, పరిశ్రమలు, పురపాలక అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఉద్యోగ మేళాల ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని వెల్లడించారు. డ్రగ్స్ నిర్మూలనకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందని, యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. చివరిగా జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, వైద్యులు, పారిశుద్ధ్య కార్మికులు, మీడియా ప్రతినిధులకు మంత్రి జూపల్లి కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు. మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి పథంలో నిలబెట్టేందుకు అందరి సహకారం అవసరమని పిలుపునిచ్చారు. "జై హింద్" నినాదంతో తన ప్రసంగాన్ని ముగించారు.

## సోనియా గాంధీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం సాకారమైంది

### - సంక్షేమ పథకాలతో పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

వనపర్తి ప్రతినిధి, జూన్ 2 (ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్షను గౌరవిస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం చిరస్మరణీయమని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలు దీర్ఘకాలం పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల మనోభావాలను అర్థం చేసుకుని, అనేక రాజకీయ ఒత్తిళ్లు, సవాళ్లను ఎదుర్కొంటూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సోనియా గాంధీ చూపిన చొరవ వల్లే తెలంగాణ రాష్ట్రం కల సాకారమైందని పేర్కొన్నారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత పదేళ్లపాటు గత పాలకుల హయాంలో తెలంగాణ అప్పుల కుప్పగా మారిందని విమర్శించారు. గత రెండున్నరేళ్లుగా కాంగ్రెస్



ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్రం పురోగతి దిశగా సాగుతోందని తెలిపారు. పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు చేరుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను ప్రజలకు తెలియజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కదిరె రాములు, పట్టణ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

### - అమరవీరుల ఆశయాల సాధనకు కృషి చేయాలి: ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, జూన్ 2 (ప్రజాజ్యోతి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్




జయశంకర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాస్వామ్య పునాదులపై సరికొత్త తెలంగాణ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్న సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలిపారు. అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. రాష్ట్రం సాధించిన ప్రగతిలో అమరవీరుల బలిదానం చిరస్థాయిగా నిలిచిపోతుందని, వారి ఆశయ సాధనకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, సాయి చరణ్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ రైజింగ్-2047 లక్ష్యంగా అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు

### రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ

### విశేష కృషి చేసిన అధికారులకు ప్రశంసాపత్రాలు

గద్వాల జూన్ 02(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి (న్యూ ఢిల్లీ),ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు)



ఎ.పి.జితేందర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా పోలీసులు గౌరవ వందనం సమర్పించగా,జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావుతో కలిసి మహనీయుల చిత్రపటాలకు నివాళులర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.సాంస్కృతిక సారథి కళాకారులు తెలంగాణ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి మాట్లాడుతూ,అభివృద్ధి, సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాల ఫలితంగానే నేటి అభివృద్ధి సాధ్యమైందని అన్నారు.అమరుల కుటుంబాలకు,ఉద్యమకారులకు నివాళులర్పించారు.తెలంగాణ రైజింగ్–2047 విజన్‌లో పేదల సంక్షేమం,సమగ్ర విధానాల రూపకల్పన,ప్రపంచస్థాయి మౌలిక వసతులు,పారదర్శక సుపరిపాలన అనే నాలుగు కీలక అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ఈ విజన్ మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు.మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు చేపట్టి ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేసినట్లు వివరించారు.జిల్లాలో మహిళల ఉచిత బస్సు ప్రయాణ పథకం,రాజీవ్ ఆరోగ్యశ్రీ,రైతు రుణమాఫీ,రైతు భరోసా,ధాన్యం కొనుగోలు,సన్న రకం వరికి బోనస్, ఉచిత సన్నబియ్యం పంపిణీ,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం,రూ.500 గ్యాస్ పథకం, గృహజ్యోతి,చేయూత పెన్షన్లు,మహిళా సంఘాలకు రుణాల మంజూరు వంటి పథకాల ద్వారా వేలాది కుటుంబాలు లబ్ధి పొందినట్లు తెలిపారు.యువతకు ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాలు,జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని,ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.అనంతరం బాలభవన్,దివ్య,రెబల్ డ్యాన్స్ అకాడమీ విద్యార్థులు ఆకట్టుకునే సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు చేశారు.వారి ప్రతిభను గుర్తిస్తూ ముఖ్య అతిథులు జ్ఞాపికలు అందజేశారు.ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో విశేష కృషి చేసిన వ్యవసాయ,మహిళా శిశు సంక్షేమ,విద్య,పంచాయతీరాజ్,ఎస్సీ అభివృద్ధి,యువజన క్రీడలు,వైద్య ఆరోగ్య,



అటవీ,గ్రామీణాభివృద్ధి,పురపాలక,పరిశ్రమలు, పోలీస్ తదితర శాఖల అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేసి సత్కరించారు.మహిళల ఆర్థిక సాధికారతలో భాగంగా 172 స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.18.38 కోట్ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాల స్టాల్స్‌ను పరిశీలించారు.అంతకుముందు జిల్లా కలెక్టర్ జెడ్పీ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం స్మృతివనంలోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు.అలాగే 1969 తెలంగాణ ఉద్యమ అమరులు పాశం సర్వారెడ్డి, కొట్టం వేణుగోపాల్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,జిల్లా అధికారులు,ఉద్యోగులు,విద్యార్థులు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

### -బిఆర్ఎస్ జెండాను ఎగరవేసిన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి): ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ అలుపెరగని పోరాటంతోనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని మఖ్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో అన్న నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి చావు నోట్లో తలపెట్టి ప్రత్యేక తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం బిఆర్ఎస్ గులాబీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సబ్బండ వర్గాలను ఏకం చేసి మిలియన్ మార్చ్ వంటి ఉద్యమాలతో కేంద్ర ప్రభుత్వంలో కదలిక తీసుకువచ్చి తప్పని పరిస్థితుల్లో పార్లమెంటులో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు పెట్టాల్సిన పరిస్థితి కల్పించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ పోరాటం వల్ల ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు అయింది అన్నారు. ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రాణాలు అడ్డుపెట్టి సాధించిన కేసీఆర్ పదేళ్లపాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేశారని అన్నారు.



కేసీఆర్ పాలనలో 24 గంటల ఉచిత కరెంటు అందించడంతో పాటు వ్యవసాయ రంగాన్ని వలసలు వెళ్లిన తెలంగాణకే ఇతర రాష్ట్రాల నుండి వలసలు వచ్చే విధంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చేసిన ఘనత కూడా కేసీఆర్ దేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీల మాయలో పడ్డ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగిస్తే గడిచిన రెండున్నరేళ్లలో ఈ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి శూన్యమని అన్నారు. మళ్ళీ సారే రావాలి తెలంగాణ అభివృద్ధి జరగాలి అంటూ తెలంగాణ ప్రజానీకం ఎదురుచూస్తున్నారని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సాక్షిగా రాబోయే రోజుల్లో కేసీఆర్ తిరిగి అధికారం చేపట్టడం ఖాయమని ఆదిశగా పార్టీ శ్రేణులు ప్రజలు సన్నద్ధంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడికి అక్కడ ఎండ కడుతూ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నరసింహ గౌడ్, మాజీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ దేవర మల్లప్ప, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాస్ గుప్తా, నాయకులు చిన్న హన్మంతు, అన్వర్ హుస్సేన్,జగ్గలి రాములు, మొగులప్ప ,బండారి ఆనంద్, మహమూద్ ,జుట్ల శంకర్, ఈశ్వర్ యాదవ్ ,నేతాజీ రెడ్డి , జె.సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### -పేట చౌరస్తాకు తెలంగాణ చౌరస్తాగా మంత్రి వాకిటి శ్రీహరి నామకరణం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జూన్ 02 (ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పార్టీలకు అతీతంగా ఉద్యమాలు చేసి ఎందరో అమరుల త్యాగాల వల్ల ఏర్పడ్డ తెలంగాణలో పదేళ్లపాటు కుటుంబ పాలన కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రం కోసం పోరాటం చేసిన ఉద్యమకారులను గుర్తించకుండా రాష్ట్ర ప్రజలకు మాయమాటలు చెప్పి పదేళ్లు పాలించింది సరిపోలేదని తెలంగాణ ఉద్యమకారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే అడ్డుపడుతున్న వారిని తెలంగాణ ద్రోహులనాలని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడలు యువజన శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని నారాయణపేట క్రాస్ రోడ్ లో తెలంగాణ ఉద్యమకారులు జి.నీలప్ప ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముఖ్యఅతిథిగా పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూల మాలలు వేసి తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. వందేమాతరం అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి ఉద్యమకారుడు నీలప్పతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా నీలప్ప ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని అన్ని పార్టీలు కలిసి చేసుకోవాల్సి ఉండగా రాజకీయల లబ్ది కోసం కొందరు రాత్రికి రాత్రే ప్రత్యేక జెండా కట్టని ఏర్పాటు చేసి జెండా ఎగురవేసి తెలంగాణ గీతాన్ని ఆలపించక కుండా మొక్కుబడిగా జెండా ఎగరేయడం తెలంగాణపై వారికి శ్రద్ధపై శంకించాల్సి ఉందని ఆయన అన్నారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ సాధించుకున్నాక గత ప్రభుత్వ నాయకులు వారి ప్రాంతాలను అభివృద్ధి చేసుకున్నారు తప్ప దక్షిణ తెలంగాణ కరువుతో వలసల జిల్లాగా ఉన్న ఉమ్మడి పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని జీవనదిగా కృష్ణానది పారుతున్న ఆ నీటిని ఉపయోగించుకుని ఈ ప్రాంత సాగు తాగునీరు అభివృద్ధికి ఇప్పుడు అడుగులు పడుతున్నాయని అందుకు రాజకీయాలకతీతంగా కలిసి కట్టుగా ఉమ్మడి పాలమూరు జిల్లాను అభివృద్ధి చేసుకుందామని అందుకు అందరు చేతులు కలపాలని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆనాడు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నటువంటి ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ప్రతి ఒక్కరికి 5 లక్షల రూపాయల ఇందిరమ్మ ఇళ్లు కేటాయించి సత్కరిస్తామని గత సంవత్సరం హామీ ఇవ్వడం జరిగిందన్నారు. తెలంగాణ ఉద్యమకారులను గౌరవించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి తెలంగాణ రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఆనాడు తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా నేడు



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు వైభవంగా నిర్వహించినటువంటి ఉద్యమకారులు జి.నీలప్ప ముదిరాజును మంత్రి అభినందించారు. 12 సంవత్సరాలుగా నారాయణపేట క్రాస్ రోడ్డులో కొనసాగుతున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ముందు తరాలు కూడా సాంప్రదాయంగా నిర్వహించేందుకు వచ్చే ఏడాది ఇదే చౌరస్తాలో అత్యంత వైభవంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని తెలంగాణ ఉద్యమకారుడు జీ.నీలప్ప ముదిరాజ్ కు సూచించడం జరిగింది. గత కొన్నేళ్లుగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్న ఈ నారాయణపేట చౌరస్తా నేటి నుంచి తెలంగాణ చౌరస్తాగా నామకరణం చేస్తున్నానని మంత్రి వాకిటి శ్రీహరి మానవహారం నిర్వహించి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఈ ప్రాంతానికి చెందిన ఎంతోమంది యువకులు ఉద్యమకారులు మలిదశ ఉద్యమాన్ని ఉవ్వెత్తున తీసుకువెళ్లి రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన ఈ ప్రాంతాన్ని ఎవరు కూడా గుర్తించలేదని మఖ్తల్ పట్టణంలోని ప్రధాన జాతీయ రహదారి పై ఉన్న ఈ చౌరస్తాన్ని తెలంగాణ చౌరస్తా అని పిలవాలని స్థానిక మున్సిపల్ కమిషనర్,చైర్మన్ కు తాను మంత్రి హోదాలో సిఫారసు లెటర్ ను పంపిస్తానని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**ప్రజలకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ చైర్‌పర్సన్ మానస స్వర్ణ**

**మున్సిపల్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన చైర్‌పర్సన్**

నాగార్జునసాగర్ జూన్ 2 ప్రజా జ్యోతి:



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నందికొండ పురపాలక సంఘ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మానస స్వర్ణ సుమన్,కమిషనర్,సైదులు, కౌన్సిలర్లతో,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు,ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాల ఫలంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం,నేడు అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు. పురపాలక సంఘ పరిధిలోని ప్రజలందరికీ ఆమె రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఈర్ల రామకృష్ణ, జానకి వెంకటేష్,సాగర్ బాబు,రమణమ్మ సైదులు,కో ఆప్షన్ సభ్యులు మూజిబ్, నిమ్మల ఇందిరా,మాజీ వైస్ చైర్మన్ రఘువీర్ బిన్నీ,ఉద్యమకారుల మహిళ విభాగం అధ్యక్షులు కాయితి జానకి రెడ్డి,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నాగార్జునసాగర్,జూన్ 02 ప్రజా జ్యోతి

నాగార్జునసాగర్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ



కార్యక్రమాని ఎస్ఐ రఘుబాబు అధ్యక్షతన నిర్వహించారు,ఈ సందర్భంగా రఘుబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ అనేక పోరాటాలు,అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించిన తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో ఏఎస్ఐలు పుల్లయ్య, మహమూద్‌లతో పాటు ఎస్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు,అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అమరుల త్యాగాల పోరాటం మరువలేనిది :సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి,రూరల్ జూన్ 2(ప్రజాజ్యోతి),

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మన బిఎన్ తిమ్మాపురం,గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ ఎడ్ల




వెంకట్,రెడ్డిజాతీయ జండాను ఎగుర వేశారు.ఈసందర్భంగా సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర,సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు మరువలేని వని, రాష్ట్ర సాధన కోసం సకల జనుల చేసిన పోరాటం గొప్పదని,రాష్ట్ర ప్రజలందరి సహకారంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం సంతోషక రమని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,గ్రామ పంచాయతీ సెక్రెటరీ,వార్డు సభ్యులు,మాజీ ఉప సర్పంచ్, మాజీ వార్డు సభ్యులు,అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

చింతలపాలెం జూన్ 2 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల కేంద్రంలో



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల వ్యాప్తంగా పలు మండల ప్రభుత్వ కార్యాలయాల్లో, పలు గ్రామ పంచాయతీ కార్యాలయల్లో, పాఠశాలల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చింతలపాలెం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ బుసిరెడ్డి రామక్రిష్ణరెడ్డి జాతీయ జెండాను జెండాను ఎగురవేసి, అమరవీరులకు నివాళులర్పించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వివి రామచంద్ర రావు, చింతలపాలెం పోలీస్ స్టేషన్ లో ఎస్సై పరమేష్, మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కందుల రామకోటిరెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఆయా కార్యక్రమాల్లో వేములూరి రంగాచారి, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి, అర్ఐ ఆత్రేయ, మోర్తాల వెంకటరెడ్డి, జంగాల పుల్లయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "ఎండ" అని "జెండా" ముందే ఎగరేసిన తహసిల్దార్ !

### ఆగ్రహం వ్యక్తం చేసిన ప్రజా ప్రతినిధులు

మోత్కూరు, జూన్ 2 (ప్రజా జ్యోతి):

రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ జండా ఆవిష్కరణ కార్యక్రమం తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం 9 గంటలకు అని తెలిపి 8.20 నిమిషాలకే జెండా ఎగరవే



సిన తహసిల్దార్ జ్యోతి తీరుపై స్థానిక ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె కార్యాలయానికి వెళ్లి ముందుగా జెండా ఎందుకు ఎగుర వేశారని ఆమెను నిలదీశారు. ఎండల కారణంగా కలెక్టర్ ముందుగా జాతీయ జెండాను ఎగుర వేయమన్నారని జ్యోతి సమాధానం ఇచ్చారు. మరి ఆ సమాచారాన్ని ముందుగా తమకెందుకు తెలియజేయలేదని, కనీసం వాట్సాప్ గ్రూపుల్లో అయినా పెట్టాలి కదా అని ఆమెను ప్రశ్నించారు. అన్ని జాతీయ పర్వదినాల జెండా ఎగరవేత కార్యక్రమం తహసిల్దార్ కార్యాలయం వద్ద 9 గంటలకు ఉంటుందని, దాన్ని మార్చి 8:30కే జెండా ఎగరవేయడం ఏమిటని, అలాంటప్పుడు తమనెందుకు పిలిచారని నిలదీశారు. ఇది తమను పిలిచి అవమాన పరచడమేనని వారు స్పష్టం చేశారు. సమయం మార్చిన విషయాన్ని ముందుగా అందరికీ తెలియజేయకపోవడం సరికాదని, మరోసారి ఇలా జరగవద్దని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పుర అధ్యక్షురాలు గడ్డం స్వప్న సోమ నరసయ్య, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి అవిశెట్టి అవిరిమల్లు, భయని రాజు, కౌన్సిలర్లు పన్నాల శ్రీవిద్య , గనగాని శైలజా నర్సయ్య, లోక్ సత్తా జిల్లా ఉపాధ్యక్షులు తీపిరెడ్డి సోమిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్ర గౌడ్, ఎడ్ల శ్రీనివాస్, జినుకల కనకయ్య, సిపిఐ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, టి. లక్ష్మీనరసయ్య , పుల్కరం మల్లేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి మందుల సురేష్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు అన్నెపు పద్మ, బందెల రవి, అనిల్ తదితరున్నారు.

## గ్రామాన్ని శుభ్ర పరుచుటలో పారిశుద్ధ్య కార్మికులు చేసే సేవలు వెలకట్టలేనివి

### సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

భువనగిరి రూరల్, జూన్ 2(ప్రజాజ్యోతి):

భువనగిరి బిఎన్ తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి గారి ఆధ్వర్యంలో గ్రామ పంచా యతీ



సిబ్బందికి శానిటేషన్ పరికరాలు,పాద రక్షలు, సబ్బులు,కొబ్బరి నూనె, గ్లౌజులు,అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి రోజు గ్రామాన్ని మన గ్రామ పరిసరా లను,డ్రైనేజీలను శుభ్రప రుస్తూ ప్రజలు ఆరోగ్య వంతంగా ఉండేందుకు పారిశుద్ధ్య,కార్మికులు చేస్తున్న కృషి వెలకట్టలేనివి అన్నారు. వారు ప్రతిరోజు ఇంటింటికి తిరిగి చెత్త సేకరించడం, గ్రామంలో ఎలాంటి అవస రాలు ఉన్న మనకు సహాయ సహకారాలు అంది స్తారని గ్రామ ప్రజలం దరు పారిశుద్ధ్య కార్మికులను చిన్న చూపు చూడకుండా వారికి సహకరించి తగిన గౌరవ మర్యాదలు ఇవ్వాలని కోరారు.అలాగే మన వంతు బాధ్యతగా మన ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవా లని, గ్రామ ప్రజలకు ఎలాంటి అవసరాలు,ఉన్నా గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రతి రోజు మనకు అందుబాటులో ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ వార్డు సభ్యులు,మాజీ ఉప సర్పంచ్,మాజీ వార్డు సభ్యులు,అంగన్వాడి టీచర్లు ఆశ కార్యకర్తల గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు..

## అమర వీరులకు ఘనంగా నివాళులు అర్పించిన ఉద్యమ నాయకులు

భువనగిరి, జూన్ 2 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం, సందర్భంగా భువనగిరి పట్టణం లోని,అమర,వీరుల స్తూపం వద్ద యాదాద్రి భువనగిరి జిల్లా ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో పూల, మాల వేసి ఘనంగా అమరులకు నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో రెడ్డి నాయక్ తండా ఉప సర్పంచ్ దారావత్ వెంకటేష్ మరియు తెలంగాణ ఉద్యమ, నాయకులు ఎండీ పప్పు ఎండీ ఇస్తియాక్ అహ్మద్. ఎండీ సుజావొద్దీన్,ఎండీ నాజిమ్,ఎండీ జలీల్,జిల్లా రిపోర్టర్ లక్ష్మి నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ ఇంతియాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు ఎంతో మంది విద్యార్థులు తమ ఆత్మ బలిదానాలు చేయడం జరిగిందని గుర్తు చేసారు. తెలంగాణ,ఉద్యమం లో కుల మతాలకు అతీతంగా అందరు కూడ ఉద్యమం లో పాల్గొన్నారని వారి కృషి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం అవతరించిం



దని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమం లో పాల్గొన్న వారిని గుర్తించి ప్లాట్లు పెన్షన్ ఇవ్వాలని అన్నారు.

## తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే సహించేది లేదు

### పవన్ కళ్యాణ్ చెడు దృష్టి వ్యాఖ్యలపై మండిపడ్డ ఎమ్మెల్యే సామేలు

### ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా తెలంగాణ సిద్ధించింది

తుంగతుర్తి, జూన్ 2,(ప్రజా జ్యోతి):

ఎందరో అమరవీరుల త్యాగ ఫలితంగా ఏర్పడిన తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బ తీస్తే సహించేది లేదని ఎమ్మెల్యే మందుల సామెల్ అన్నారు. మంగళవారం



మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం 14 సంవత్సరాలు కొట్లాడి ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితంగా సోనియా గాంధీ కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నామన్నారు. తెలంగాణ ఆత్మ గౌరవం కోసం కూడుకున్న వ్యవస్థ అని, తెలంగాణ అనేది ప్రపంచవ్యాప్తి చెందిన పదం అన్నారు. కొట్లాడి, పోరాడి సాధించుకున్న తెలంగాణలో మళ్లీ ఆంధ్ర పెత్తందారుల పెత్తనం ఏంటని విమర్శించారు. తెలంగాణలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన చెడు దృష్టి వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఈ వాక్యాలు తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను ఆత్మ గౌరవాన్ని కించపరిచేలా ఉన్నాయని ఆరోపించారు.తెలంగాణ ఏర్పడిన తర్వాత 11 రోజులు తాను పస్తులు ఉన్నానని పవన్ కళ్యాణ్ అనడం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజానీకంపై విషం కక్కినట్లు కాదా అని ప్రశ్నించారు. తెలంగాణ రావడం ఇష్టం లేకనే పవన్ కళ్యాణ్ ఇలా మాట్లాడుతున్నారన్నారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడితే ఖబర్దార్ పవన్ కళ్యాణ్ అని హెచ్చరించారు. తెలంగాణలో ఎవరైనా బ్రతకొచ్చు కానీ తెలంగాణ వ్యవస్థ పైన, ఆత్మగౌరవంపైన దెబ్బతిస్తే కోరుకునేది లేదన్నారు. 2009లో తెలంగాణ ఏర్పడితే వచ్చిన తెలంగాణను ఆంధ్ర పెత్తందారులు వెనక్కి తీసుకునేలా ప్రయత్నాలు చేశారన్నారు. పవన్ కళ్యాణ్ నీ సినిమా చూసేవాళ్ళు ఉంటారు... అభిమానులు ఉంటారు కానీ తెలంగాణ ఆత్మగౌరవం మీద దెబ్బతీస్తే ఊరుకునేది లేదన్నారు. 60ఏళ్లుగా ఆంధ్ర వలస పాలకుల చేతిలో మేము గోసపడ్డాం మళ్లీ మీ పెత్తనం ఏమిటన్నారు. నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నిధులు, నియామకాలు ఉద్యోగాల కోసమే ప్రత్యేకంగా రాష్ట్రము ఏర్పాటు చేసుకొని అభివృద్ధిలో సాగుతుందని అన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో లక్షలాది మంది ఆంధ్ర ప్రజలు ఉన్నప్పటికీ ఐక్యంగా ఉంటూ అభివృద్ధి కొనసాగుతుందని, తెలంగాణతో కోనసీమ ఎండిపోతుందని చెప్పడం విడ్డూరంగా ఉందని, పవన్ కళ్యాణ్ తెలంగాణ రాష్ట్రం పై విషం కక్కడం దురదృష్టకరమని అన్నారు. తెలంగాణ, ఆంధ్ర ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి ఉంటారని, రాష్ట్రాల విభజనలో చిన్న చిన్న సమస్యలు ఉంటాయని వాటిని పరిష్కరించుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, రేగటి రవి, రేగటి వెంకటేశ్వర్లు, నాగం సుధాకర్ రెడ్డి, నల్లు రామచంద్రారెడ్డి, పచ్చిపాల వెంకన్న చామకూరి శ్రీను, మాచర్ల అనిల్, గంగరాజు యాదవ్, కోడి కుమార్, దాసరి శీను, పోలెపాక రామచంద్రు, అనుదీప్, వివిధ గ్రామాల సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బాల్యం నుండే దంత సంరక్షణ అలవాటు చేయాలి

మోత్కూరు, జూన్ 2 (ప్రజా జ్యోతి):

విద్యార్థులకు బాల్యం నుండే దంత సంరక్షణ అలవాటు చేయాలని పాలడుగు గ్రామ సర్పంచ్ అంతటి భగవంతు అన్నారు. మంగళవారం మండలంలోని పాలడుగు గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో ఏ బి ఆర్ డెంటల్ హెల్త్ కేర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత దంత వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు డాక్టర్లు రిషి కమల్ రెడ్డి, భరత్ రెడ్డి, అమిత్ రాజుల సహకారంతో ఒక



సంవత్సరం పాటు ఉచితంగా దంత వైద్యం, ప్రతి విద్యార్థికి నాలుగు బ్రెష్ లు, 8 టూత్ పేస్టులు పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. వారి సేవలను సర్పంచ్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎపిసి చైర్మన్ శైలజ, ఉప సర్పంచ్ సైదులు, ప్రధానోపాధ్యాయులు యెరెడ్ల కమలాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు, యువకులు, మహిళ సంఘ సభ్యులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సమ్మర్ క్యాంపు ముగింపు సందర్భంగా విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేయడం జరిగింది.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మోత్కూరు, జూన్ 2 (ప్రజా జ్యోతి):

మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రవేశం పొందేందుకు విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహం చూపుతున్నారని ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవిందరాయుడు అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వచ్చిన పలువురు తల్లిదండ్రులు తమ



పిల్లలను బడిలో చేర్చారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుండి వచ్చిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు దేవినేని అరవింద రాయుడు ప్రవేశ పత్రాలను ఇచ్చి బడిలో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన తల్లిదండ్రులతో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విలువలతో కూడిన విద్య అందుతుందని, ప్రైవేట్ పాఠశాలకు వెళ్లి ఆర్థికంగా నష్ట పోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంప్రసాద్, రామకృష్ణ, ప్రవీణ్, ఆర్. వెంకటాచారి, తొర్ర ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## బుద్ధవనంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నాగార్జునసాగర్ జూన్ 2 ప్రజా జ్యోతి:

నాగార్జునసాగర్‌లోని అంతర్జాతీయ బౌద్ధ వారసత్వపార్క్ బుద్ధవనంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



అత్యంత ఘనంగా జరిగాయి.బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా మల్లేపల్లి లక్ష్మయ్య బుద్ధవనం ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగాలు,సుదీర్ఘ పోరాటాల ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు.ప్రపంచ పటంలో తెలంగాణకు, ముఖ్యంగా నాగార్జునసాగర్‌కు బౌద్ధ సంస్కృతి పరంగా ప్రత్యేక గుర్తింపు తీసుకురావడానికి బుద్ధవనం ప్రాజెక్ట్ ఎంతో కృషి చేస్తోందని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సుధాన్ రెడ్డి,శ్యామ్ సుందర్ రావు,శాసన,రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ఆలేరు జూన్ 2 ప్రజా జ్యోతి:

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కార్యాలయంలో



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బాలమణి భాస్కర్ జెండా ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మేనేజర్ జగన్మోహన్, కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ కార్యాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

### తెలంగాణ విశ్వవిద్యాలయంలో విశ్వవిద్యాలయ
# ఫార్మసీ కళాశాల ఏర్పాటు కొరకు విజ్ఞప్తి

- ఏబీవీపీ యూనివర్సిటీ కార్యదర్శి సమీర్



**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి, జూన్ : 2**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో లో వైస్ ఛాన్సలర్ గారికి వినతిపత్రం సమర్పించడమైనది. ఈ సందర్భంగా యూనివర్సిటీ కార్యదర్శి సమీర్ మాట్లాడుతూ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఇంటర్మీడియట్ బైపిసి పూర్తి చేసిన వేలాది మంది విద్యార్థులు ప్రభుత్వ ఫార్మసీ కళాశాల లేకపోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు గల ఫార్మసీ కోర్సు వంటి ఉన్నత విద్యను అభ్యసించలేకపోతున్నారు. ఇది చాలా దురదృష్టకరం. అంతేకాకుండా, ఒక విద్యార్థి బీఫార్మసీ చదవాలంటే కనీసం 250-350 కి.మీ ప్రయాణించి ప్రైవేట్ కళాశాలల్లో భారీ ఫీజులు చెల్లించాల్సి వస్తుంది. ఇది గ్రామీణ మరియు వెనుకబడిన విద్యార్థులకు పెను భారంగా మారింది. ఇది అత్యంత ప్రాధాన్యత కలిగిన విషయంగా పరిగణించి, ప్రభుత్వానికి ప్రతిపాదన పంపి వెంటనే జీవో జారీ అయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాంత వనవాసి కన్వీనర్ అశోక్,యూనివర్సిటీ సంయుక్త కార్యదర్శి అనిల్,నాయకులు నితిన్,సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని
# ఘనంగా నిర్వహించిన మండల అధ్యక్షుడు నవీన్ గౌడ్

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 2**
ఇందల్వాయి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మోత్కూర్ నవీన్ గౌడ్ పథకాన్ని ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభ సందర్భంగా మండల ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపి ఎన్నో సంవత్సరాల పాటు సాగిన తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలు ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిందని పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించినట్టు తెలిపారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోవడం ప్రతి తెలంగాణ వాసికి గర్వకారణం అని అన్నారు అలాగే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు సహకరించిన సోనియాగాంధీకి తెలంగాణ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారని నవీన్ గౌడ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మండల ప్రజలు పాల్గొని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు తెలంగాణ అభివృద్ధి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు కలిసి పనిచేయాలని వేడుకున్నారు.



### సీసీరోడ్లు లేని గల్లీలలో మొరం వేయాలని
# గంగారం తండా గ్రామపంచాయతీ నిర్ణయం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 2**
ఇందల్వాయి మండల కేంద్రంలోని బంగారం తాండ గ్రామపంచాయతీ పరిధిలో సిసి రోడ్లు లేని గల్లీలో మరో వెయ్యాలని గ్రామపంచాయతీ పాలకవర్గం నిర్ణయించింది. ఈ నిర్ణయం అమల్లో భాగంగా సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామాల్లోని పలు సందర్శించి రోడ్ల పరిస్థితిని పరిశీలించారు. గ్రామంలో ఏయే గల్లీలలో సీసీ రోడ్లు లేవో గుర్తించి ఆయా ప్రాంతాల్లో మొరం వేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఈ చర్యలు తీసుకున్నట్టు పాలకవర్గం పేర్కొన్నారు. పరిశీలన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగీత దిలీప్ ఉపసర్పంచ్ ధూమ. వార్డ్ మెంబర్ గణేష్. వార్డ్ మెంబర్ బుజ్జి. వార్డ్ మెంబర్ మమత. బాబూలాల్ శీను కాజా బాషా తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు
# ఘనంగా నిర్వహించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి బట్




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 2**
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ రవి మోహన్ బట్ జాతీయ పథకాన్ని ఆవిష్కరించి జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అందరికీ తెలియజేశారు తెలంగాణ ప్రభుత్వం అడవి సంరక్షణ అభివృద్ధి కార్యక్రమాలకు ఎంతో సహకారం అందిస్తుందని తెలిపారు. రాత్రింబగళ్లు శ్రమిస్తూ అడవి సంపద పరిరక్షణ కృషి చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇందల్వాయి అడవి పరిధిలో సుమారు 23 వేలఎకరాల విస్తీర్ణంలో అడవి ప్రాంతం ఉందని ఈ ప్రాంతంలో మొక్కలు పెంపకం ప్లాంటేషన్ కార్యక్రమాలు అడవి జంతువులకు తాగునీటి సౌకర్యాలు కల్పించడం నీటి కొరత ఉన్న ప్రాంతాల్లో బోర్లు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం పూర్తి సహకారం అందించిందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడటం ఎందరో అమరవీరుల త్యాగాల ఉద్యమకారుల పోరాటాల ఫలితం అని రవి మోహన్ బాట్ పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరులను ఈ సందర్భంగా పురస్కరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అడవి శాఖ సిబ్బంది అధికారులు సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు పాల్గొన్నారు.





# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**సిరికొండ ( ప్రజా జ్యోతి)జూన్ 2**
సిరికొండ మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సిరికొండ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ భవనం సమీపంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం మరియు జాతీయ ఐక్యత కోసం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భవించినా ప్రజలు ఆశించిన సామాజిక న్యాయం ఇంకా పూర్తిగా సాధ్యం కాలేదు. దొరల పాలన, గడిల పాలనకు ముగింపు పలికి, అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పించే సామాజిక పరిపాలన తెలంగాణలో స్థిరపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నక్క రాజేశ్వర్, ధర్పల్లి బాబురావు, పోతుగంటి మధు, చౌటుపల్లి ప్రభాకర్, కనగందుల గోపి, తలకట్ల గంగారెడ్డి, బచ్చు మారుతి, మాద రాజేందర్, ప్రశాంత్, అన్నారం శ్రీనురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



### ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయంలో
# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) జూన్. 2**
ఇందల్వాయి మండల కేంద్రంలోని ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో బాలయ్య ఎంపీడీవో అనంతరావు జాతీయ పథకాన్ని ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ జెండాలను ఎగురవేశారు. అనంతరం ఎమ్మార్వో బాలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఎందరో మహానుభావుల త్యాగాల ఉద్యమకారుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదించిందని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను ప్రతి ఒక్కరు స్పందించుకోవాలని వారికి ఘన నివాళులు అర్పించాలని ఆయన పిలుపునిచ్చారు. ఎంపీడీవో అనంతరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని రాష్ట్ర పురోగతికి కృషి చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన నాయకులు ఉద్యమకారుల సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ డిప్యూటీ మేడం తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# కానిస్టేబుల్ కిష్టయ్యకు ఘన నివాళులు



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 02. (ప్రజాజ్యోతి)**
జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా ప్రాంతంలోని కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహానికి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్..మలిదశ తెలంగాణ ఉద్యమంలో తొలి అమరుడు అయినటువంటి కానిస్టేబుల్ కిష్టయ్య విగ్రహానికి అభిషేకం చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. మలి దశ తెలంగాణ ఉద్యమం ఉధృతమైన సందర్భంలో కిష్టయ్య కానిస్టేబుల్ గా కామారెడ్డి విధులు నిర్వహిస్తూ, ఆంధ్రపాలకుల పాలనలో వారు చేస్తున్న ఆకృత్యాలకు విధిస్తున్న నిర్బంధాలకు చలించి, కానిస్టేబుల్‌గా తెలంగాణ ఉద్యమకారులను చెదరగొట్టలేక,విధులు నిర్వర్తించలేక తీవ్ర మనస్తాపం చెంది డ్యూటీలో ఉండగానే సెల్ టవర్ ఎక్కి తుపాకీతో కాల్చుకొని అమరుడు అవ్వడం జరిగింది. శ్రీకాంత్ చారి మరణానికి మూడు రోజుల ముందే మరణించినటువంటి కానిస్టేబుల్ కిష్టయ్యను తెలంగాణ మలిదశ తొలి ఉద్యమకారుడిగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని చరిత్రలో తన పేరు తెలంగాణ రాష్ట్ర సాధనలో ముందుండాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గ్యార అఖిల, కొత్తపల్లి లలిత చిట్టిబాబు,బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు నీల నాగరాజు,సభావత్ వినోద్ నాయక్,ఆర్మీ జవాన్ నరేందర్,మదన్, ప్రశాంత్,దేవరాజు తదితరులు పాల్గొన్నారు..

# బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**బాన్సువాడ/బీర్కూర్, జూన్ 2 ప్రజా జ్యోతి**
బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో కంటి వైద్య సహాయకుడు సతీష్ 38 మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం మెరుగైన వైద్యం అవసరమైన 13 మంది రోగులను కంటి ఆపరేషన్ కోసం బోధన్‌లోని లయన్స్ కంటి ఆసుపత్రికు రిఫర్ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో లయన్స్ క్లబ్ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సితలె రమేష్ మాట్లాడుతూ, పేద మరియు అవసరమైన ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడం తమ సంస్థ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్య సహాయకుడు సతీష్, లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యులు కిషోర్ ప్రభుదాస్, భరత్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు లయన్స్ క్లబ్ సేవలను అభినందించారు.

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో
# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కామారెడ్డి ప్రతినిధి జూన్ 02. (ప్రజాజ్యోతి)**
మంగళవారం మాచారెడ్డి మండల కేంద్రంలోని గజ్యా నాయక్ తండ ఎక్స్ రోడ్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు పగడాల బాలచంద్రం ఆధ్వర్యంలో జాతీయ జెండా తో పాటు బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన ఉద్యమ చరిత్రను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ పార్టీ అధ్యక్షులు అంజినాయక్, రైతు బంధు మాజీ అధ్యక్షులు భూక్యా నర్సింలు, మాజీ మండల కోప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాన్, మాజీ ఎంపీటీసీలు బుస శ్రీనివాస్ బట్ట రమేష్ ఏడపల్లి శ్రీనివాస్ నాయకులు శ్రీశైలం, హేమ్లానాయక్, అంబటి నారాయణ, తోకల కిషన్, మల్లేష్ యాదవ్, మోతుకు ఎల్లయ్య, వివిధ గ్రామాల అధ్యక్షులు శేషిధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్, మరియు నాయకులు దేవరాజు, రాజు, పర్శరాములు, దయాకర్ రావు, అజీజ్, ఎల్లయ్య, విజయ్, లక్ష్మన్, శ్రీనివాస్, సత్రు, మరియు తదితరులు పాల్గొన్నారు.



### బదిలీపై వెళ్తున్న పంచాయతీ
### కార్యదర్శులను సన్మానించిన ఎంపీడీవో మనోహర్ రెడ్డి



**సిరికొండ( ప్రజా జ్యోతి)జూన్ 2**
సిరికొండ మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శుల బదిలీలలో భాగంగా ఇతర మండలాలకు బదిలీపై వెళ్తున్న పంచాయతీ సెక్రెటరీలకు మరియు ఇతర మండలాల నుండి సిరికొండ మండలానికి నూతనంగా విచ్చేసినటువంటి సెక్రటరీల కు ఈరోజు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. బదిలీపై వెళ్లిన వారిలో రాహుల్, ప్రశాంత్, బొల్లిశేఖర్, జక్కు నికిత, కొండుక శ్రీధర్ ఉన్నారు. సిరికొండ మండలానికి నూతనంగా విచ్చేసిన వారిలో మానస, విజయ్ ఈ కార్యక్రమంలో ఎంపీడీవోకే మనోహర్ రెడ్డి, ఎంపీవో తారాచంద్, ఏపీవో మండల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### బదిలీపై వెళ్తున్న అధికారులకు ఘన సన్మానం



**కామారెడ్డి ప్రతినిధి జూన్ 02. (ప్రజాజ్యోతి)**
కలెక్టరేట్ కార్యాలయం లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని బదిలీ పై వెళుతున్న అధికారులను జ్ఞాపికను అందించి సన్మానించారుజిల్లా గ్రామీణ సంక్షేమ అధికారి (డీజీడబ్ల్యూఓ) ఎం. సతీష్ ,, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి (డీబీసీడీఓ) కె. జయరాజ్ బదిలీలు జరిగిన సందర్భంగా మంగళవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో)తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న అధికారుల సేవలను కలెక్టర్ ప్రశంసించారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో వారు అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. వారి భవిష్యత్ బాధ్యతల్లో మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎం. సతీష్ , కె. జయరాజ్ ని శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు వారి సేవలను గుర్తుచేసుకుంటూ అభినందనలు తెలియజేశారు.

### తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో
### ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు: సబిడి రమేష్

**బాన్సువాడ ఆర్‌సి, జూన్ 2 (ప్రజా జ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు తెలంగాణ స్తూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ తాహెర్, వర్కింగ్ ప్రెసిడెంట్ సబ్బిడి రమేష్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు సంగమేశ్వర్ తదితర నాయకులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను స్మరించుకున్నారు. తెలంగాణ సాధనలో అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనే వారికి నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ప్రజా సంక్షేమం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.



### తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ
# వేడుకలు ఘనంగా నిర్వహించిన జిల్లా పోలీసు శాఖ

- అమరవీరుల పోరాటం, ఆత్మత్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది
- జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు
- జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర





**కామారెడ్డి ప్రతినిధి జూన్ 02. (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం కామారెడ్డి జిల్లా క్యాంపు కార్యాలయం మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, జాతీయ జెండాను ఆవిష్కరించి,పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అవతరించి 12 వసంతాలు పూర్తి చేసుకొని, నవశకానికి నాంది పలుకుతూ 13వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు, సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎందరో అమరులు చేసిన ఆత్మబలిదానాలు, మహనీయుల త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనలో భాగంగా రాష్ట్ర అభివృద్ధికి ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. తెలంగాణ బిడ్డలుగా రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం కృషి చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జిల్లా పోలీసు శాఖ తరపున కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాల ద్వారా వివిధ రకాల ఆన్‌లైన్ మోసాలు, పోక్సో చట్టం కింద నమోదవుతున్న నేరాలు, మహిళలు మరియు చిన్నారుల భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహారెడ్డి, కామారెడ్డి డీఎస్పీ మధుసూదన్, స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు సంతోష్ కుమార్, నవీన్, ఆర్ఎస్ఐ శైలూ, ఎస్ఐలు మరియు జిల్లా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# అన్ని వర్గాల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రం



మెదక్ (ప్రజాజ్యోతి)
జూన్ 2 వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందుగుల గంగాధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ పరాయపాలనలో దగాపడ్డ తెలంగాణ విముక్తికై విద్యార్థులు, సకల జనులు, యువకులు, అన్ని వర్గాల ప్రజల పోరాట ఫలితమే తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి అప్పటి యూపీఏ చైర్పర్సన్, శ్రీమతి. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని తెలిపారు. కవులు, కళాకారులు, మేధావుల కృషి గర్వించదగ్గదని, అమరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రమని పేర్కొన్నారు ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కానుక రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్. దొంతి నరేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ తుడుపునూరు చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్. రాగి అశోక్, కౌన్సిలర్లు ఎండి మనసూర్, గంట సంపత్, శివరామకృష్ణ, అవారి రాజశేఖర్, ఎండి గౌస్, శశాంక్, శ్రీమతి హరిత నర్సింగ్ రావు, అరుణ సిద్ధ రాములు, రాజవ్వ మల్లేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు. ఎండి హఫీజ్ మోల్సాబ్, నాయకులు ఆంజనేయులు గౌడ్, దేవుల నాయక్, బాలరాజు యాదవ్, మహమ్మద్ సమ్మె, వస్త్రాగంలో బాలరాజు, కొండ శీను శ్రీమతి దాన్లో భవాని, మహిళా కాంగ్రెస్ నాయకులు స్వరూప, శ్రీమతి రాజేశ్వరి, సయ్యద్ కుమార్, మైపాల్, పూసల సంతు, యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

ప్రజా జ్యోతి రేగోడు( మే 02):
రేగోడ్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద, గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవరణలో మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా రాష్ట్ర అవతరణ వేడుకల్లో జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12వ తెలంగాణ రాష్ట్ర అవతర ఉత్సవాల శుభ సందర్భంగా ప్రజలందరికీ మా పాలకవర్గం తరుపున శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కాంగ్రెస్ పార్టీ మరియు మన నాయకుడు దామోదర రాజనర్సింహ కీలక పాత్ర పోషించారని, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది సోనియా గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజాపాలన ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువైందని, రాష్ట్ర ప్రజలందరూ ప్రభుత్వ పనితీరుపై సంతృప్తిగా ఉన్నారని అన్నారు. మన ప్రియతమ నాయకులు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పేదల పెన్నేది రాష్ట్ర వైద్య ఆరోగ్య అండ్ సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ గారి ఆధ్వర్యంలో రేగోడ్ మండల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉప అధ్యక్షుడు మన్నే భాస్కర్, రేగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబర్ రావు, ఏఎంసి డైరెక్టర్లు ఫాజిల్, శ్రీధర్ గుప్తా, మాజీ ఎంపీటీసీ మన్నే నరేందర్, ఉప సర్పంచ్ ధనలక్ష్మి మల్లికార్జున్, నాయకులు చిద్రే కృష్ణ, గొల్ల భాస్కర్, చక్రపాణి, మహేష్, శివ కుమార్, రమేష్ చారి, రమేష్, కె. శంకర్ చారి, ఎం.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

- ప్రజాపాలన ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ
- సంక్షేమ పథకాలు ప్రతి పేద గడపకు చేరాలి
- మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు పర్వీన్ చోటుమియా



# త్యాగాల చరిత్రకు విముక్తి కల్గించింది అధినేత కేసీఆర్

కొల్చారం (ప్రజాజ్యోతి ), జూన్ 02 :
త్యాగాల చరిత్రకు విముక్తి కల్గించింది బిఆర్ఎస్ అధినేత కేసీఆరే నని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డిలు అన్నారు. మంగళవారం అవమానాలమండల కేంద్రమైన కొల్చారంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యాయానికి ముగింపు పలికిన రోజు.. స్వాతంత్రం పొందిన దేశంలోనే పిడికెడు ఆత్మగౌరవం కోసం, కసికేడు నీళ్ల కోసం కొన్ని ఉద్యోగాల కోసం, మళ్లీ స్వాతంత్ర్య సమరమే చేసిన నేల తెలంగాణ అడుగడుగునా అవమానాలను భరించి అన్నచివేతల కింద నలిగి, అణగదొక్కబడి, అస్తిత్వం కోసం తపించి, అగ్నిజ్వాలలై రగిలి, అగ్నిపర్వతం లాంటి ఉద్యమాన్ని సృష్టించిన నేల తెలంగాణ, ఆ ఉద్యమ గర్భము నుంచి పురుడు పోసుకున్న ప్రజారాజ్యం తెలంగాణ, త్యాగాల రక్తంతో పుట్టిన నేల తెలంగాణ ఆత్మగౌరవ పతాకంగా ఎగిసిన నేల తెలంగాణ అని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి లు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా . అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ సంక్షేమం కోసం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సకాలంలో ఎరువులు సరఫరా చేయలేక, రుణమాఫీ చేయలేక రైతు బరోసా డబ్బులు ఇవ్వలేక ధాన్యం కొనుగోలు చేయలేక ప్రభుత్వం రైతులను తీవ్రంగా మోసం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం పనితీరు మార్చుకోకపోతే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతుల పక్షంగా ఉద్యమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు మోహన్, స్వర్ణలత విజయ్, కొల్చారం ఉప సర్పంచ్ గోపిరాణి, మాజీ సర్పంచ్ అక్కం గారి శ్రీధర్ గౌడ్, రంగంపేట సహకార సంఘం ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, జిల్లా నాయకులు ముత్యం గారి సంతోష్ కుమార్, మాజీ సర్పంచ్ కరెంట్ రాజా గౌడ్ ,చిట్యాల యాదయ్య, నంగునూరు గౌరీ శంకర్ , సాయిని సిద్ధి రాములు, దండు ప్రశాంత్ తేజ , మాజీ సర్పంచ్ గోదావరి, తదితరులు పాల్గొన్నారు.

- అవమానాల అధ్యాయానికి ముగింపు పలికిన రోజు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు రాంపల్లి గౌరీ శంకర్ గుప్తా, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు రవితేజ రెడ్డి



## చిల్డ్రన్స్ పార్క్‌లోనే మృగశిర చేపల సంత!

- కమిషనర్‌కు వ్యాపారుల వినతి.. సానుకూల స్పందన

నర్సాపూర్ (ప్రజాజ్యోతి) మృగశిర కార్తెను పురస్కరించుకుని పట్టణంలో నిర్వహించే చేపల సంతను ఈ ఏడాది స్థానిక చిల్డ్రన్స్ పార్క్ ప్రాంగణంలో ఏర్పాటు చేయాలని కోరుతూ చేపల వ్యాపారులు, దుకాణదారులు మున్సిపల్ కమిషనర్ సాయికుమార్‌కు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ.. ప్రజలకు, వ్యాపారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్తె నాడు చేపల కొనుగోలుకు ప్రజలు భారీగా తరలివచ్చే అవకాశం ఉన్నందున.. ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్యం, తాగునీరు వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ఏర్పాట్లు చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు.

# గ్రామీణ విద్యా వికాసానికి స్కై బాట



నర్సాపూర్/హత్నూర (ప్రజాజ్యోతి)
పల్లెటూరి పిల్లలకు అంతర్జాతీయ స్థాయి డిజిటల్ విద్యనందిస్తూ, వారి భవితకు వెలుగులు నింపేందుకు 'స్కై ఆర్గనైజేషన్' సాగిస్తున్న కృషి అభినందనీయం. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని కొనియాల్ గ్రామంలో నూతన ట్యూషన్ సెంటర్‌ను సర్పంచ్ సుజాత సత్యం, సంస్థ వ్యవస్థాపకుడు షేక్ మహబూబ్ కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామీణ విద్యార్థుల నైపుణ్యాల పెంపే ధ్యేయంగా వినూత్న ఆలోచనలతో స్కై ఆర్గనైజేషన్ ముందుకు సాగుతోంది. గత ఏడాది ఫిబ్రవరి 14న గుండ్ల మాచునూర్ గ్రామం నుంచి ఈ సంస్థ ప్రస్థానం ప్రారంభమైంది. పల్లెటూరి పిల్లలకు ఏఐ, డిజిటల్ చదువులు, కంప్యూటర్లు, ఒలింపిక్ క్రీడలు, మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్‌లో శిక్షణ ఇస్తూ అండగా నిలుస్తోంది. డిజిటల్ అప్ రన్నింగ్ ప్లాట్‌ఫామ్, ఫుడ్ స్టేషన్ వంటి వినూత్న ప్రాజెక్టులతో పల్లెల అభివృద్ధికి తోడ్పడుతున్న స్కై సేవా దృక్పథాన్ని స్థానికులు విశేషంగా కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- మువ్వన్నెల రెపరెపలు

కౌడిపల్లి ప్రజా జ్యోతి జూన్2 మండల కేంద్రమైన కౌడిపల్లి లో మండల పరిధి ఆయా గ్రామ పంచాయతీలలో మంగళవారం రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రారంభించారు .మండల కేంద్రమైన కౌడిపల్లి లో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, ఎంపీడీవో శ్రీనివాస్, తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ కృష్ణ ఎంపిడిఓ కార్యాలయం డి ఎల్ పి ఓ సాయిబాబా, ఎంఆర్సి కార్యాలయం వద్ద ఎంఈఓ బాలరాజు, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడిఏ పుణ్యవతి ,పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద డి ఈ,ఈ రాధిక లక్ష్మి, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం సంగీత, వెటర్నరీ ఆసుపత్రి వద్ద డాక్టర్ ఫర్వీన్, ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయా శాఖ అధికారులు మండల గ్రామ పంచాయతీల వద్ద సర్పంచులు పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు అంగన్వాడీ కేంద్రాలలో టీచర్లు పతాకావిష్కరణ చేశారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, శ్రీనివాస్, డిప్యూటీ తాసిల్దార్ జహీర్ ఎంపీ ఓ రామారావు ,మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కౌడ శ్రీనివాస్ గుప్తా గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రం దుర్గా గౌడ్, యువ నాయకులు పోల నవీన్ కుమార్ ,ఉప సర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, వార్డు సభ్యులు , చిలుముల రాజీ రెడ్డి, సందీప్ కుమార్,లక్ష్మీ శరత్,మాధవి మహేష్,బొంతమ్మ సంగప్ప, ప్రశాంత్, దేవేందర్ ,,రమేష్ నాయక్ , నాయకులు పునరీకం గౌడ్ ,రమేష్ గౌడ్, సత్య నారాయణ గౌడ్ రాగుల భూమయ్య పటేల్, రమేష్ ఆయా శాఖల అధికారులు మండల పరిధి గ్రామాలసర్పంచులు ,అంగన్ వాడీ టీచర్లు, పాల్గొన్నారు

## వైభవంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు

కొల్చారం (ప్రజాజ్యోతి ) జూన్ 2 :
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కొల్చారం తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ శ్రీనివాసాచారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా బేగం, మండల వ్యవసాయ అధికారి కార్యాలయం వద్ద వ్యవసాయ అధికారి శ్వేత కుమారి, పోలీస్ స్టేషన్లో ఎస్సై మహమ్మద్ మహినుద్దీన్, గ్రామపంచా యతీ కార్యాలయం వద్ద సర్పంచ్ దేవన్న గారి శేఖర్, రంగంపేటలో ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు ఉపేందర్ రెడ్డి, సహకార సంఘం వద్ద ఉపాధ్యక్షులు మోత్కు మల్లేశం, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ అరిగే స్వర్ణలత విజయ్ లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజలు ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్లు దేశానికే ఆదర్శం

- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి
- ఏల్ బంజేరుపల్లిలో సంబరంగా నూతన ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం





తొగుట, జూన్ 02 (ప్రజాజ్యోతి)
ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ కొనియాడారు. మంగళవారం తొగుట మండలంలోని ఎల్ బంజర్పల్లి గ్రామంలో నూతన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హజరైన చెరుకు శ్రీనివాస్ రెడ్డి హాజరై నూతన ఇండ్లను ప్రారంభించి లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల వరకు గుడిసెలు లేని తెలంగాణగా నిర్మించడానికి సిఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. దుబ్బాక నియోజకవర్గ లో సైతం గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చి దిద్దుతానన్నారు. రాష్ట అవతరణ దినోత్సవం సందర్భంగా దుబ్బాక నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలుపుతున్నామని, సోనియా గాంధీ కృషి, రాహుల్ గాంధీ, మల్లిఖార్జున ఖర్గే ఆధ్వర్యం, విద్యార్థి, ఉద్యోగ, ప్రజా సంఘాలు, ఉద్యమకారుల పోరాటాల ఫలితంగా తెలంగాణ సాధించడం జరిగిందని, రాష్ట సాధన అనంతరం తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ గాంధారి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, సర్పంచ్ నర్సింలు, నాయకులు భూపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, కొంగరి నర్సింలు, పంది రాజు, కృష్ణ గౌడ్, బండారు రమేష్ గౌడ్, వడ్డే కిష్టయ్య, బెజ్జనమైన అనిల్, రాములు, చందా సత్తయ్య, ఎన్నం కొండల్ రెడ్డి,నారాయణ రెడ్డి, బిక్షగౌడ్, బక్కొల్ల నరసింహారెడ్డి, జిడిపల్లి స్వామి, భాను, గౌస్ పాషా,చిక్కుడు ఉప్పలయ్య, కొమ్మేష్, యాదయ్య ఆంజనేయులు, భాను, భాస్కర్, నందు తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ పోరాటం తోనే తెలంగాణ రాష్ట్రం సాకారం

- మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి

తొగుట, జూన్ 02 (ప్రజాజ్యోతి):
జల దృశ్యంలో చిన్న ధారగా మొదలై తెలంగాణలోని సబ్బండ వర్గాలను తనలో కలుపుకొని దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందని మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని వెంకట్రావుపేటలో సర్పంచ్ బండారు కవిత స్వామి గౌడ్ తో కలిసి పాల్గొన్నారు. తెలంగాణ తల్లి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధించుకొన్న రాష్ట్రాన్ని కెసిఆర్ సకల జనుల ప్రగతి వేదికగా మార్చి బంగారు తెలంగాణగా తీర్చిదిద్దారన్నారు. తెలంగాణ రాక ముందు గుక్కెడు తాగు, సాగు నీటికోసం, కరెంటు కోసం అష్ట కష్టాలు పడ్డామని గుర్తు చేశారు. నాడు తెలంగాణ అంటేనే వెక్కిరించిన గొంతులు, నేడు మన వెన్నంటి వచ్చేలా చేసిన ఘనత కేసీఆర్ కార్యదీక్షా దక్షతకే దక్కుతుందన్నారు. నాడు తెలంగాణ వస్తే ఏమోస్తాయో అని చెప్పిన కేసీఆర్ నిధులు, నీళు,, నియామకాలు అందించి తెలంగాణ సాధనకు ఫల ప్రదం చేయడం జరిగిందన్నారు. అసాధ్యం అనుకున్న గోదావరి జలాలను కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ఒడిసిపట్టి బీడు భూములను సస్యశ్యామలం చేయడం జరిగిందన్నారు. రైతు బిడ్డగా 65 వేల కోట్లు రైతు బంధు, రైతు బీమా పథకాల ద్వారా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు.



ఇది దేశ చరిత్రలో ఒక రికార్డు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచోళ్ల లింగం, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, నాయకులు డబ్బికారి పెంటోజీ, పిట్ల వెంకటేష్, జహంగీర్, ఎర్రోళ్ల చంద్రం, మిద్దె శ్రీనివాస్, కొక్కొండ సురేష్, పులిగారి నర్సింలు, పాత్కుల బాలేష్, బెజ్జనమైన నవీన్, జూపల్లి జహంగీర్, శంకరయ్య, ఎంగలి రాకేష్ వడ్డె రాములు, నాంపల్లి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్ని వీరుకు ఎంపికైన మండల వాసి



అల్లాదుర్గం జూన్ 02 (ప్రజాజ్యోతి)
అల్లాదుర్గం.. అల్లాదుర్గం మండల పరిధిలోని ముస్లాపూర్ గ్రామానికి చెందిన గణేష్ భారత సైన్యంలో అగ్ని వీర్ కు ఎంపికయ్యారు. దేశానికి సేవ చేయడానికి అగ్ని వీర్ ఎంపిక కావడం పట్ల, గణేష్ తల్లిదండ్రులు గ్రామస్తులు, ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గడి పెద్దాపూర్ వాలీబాల్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ ను ఘనంగా సన్మానించారు. కటోర శ్రమ ,పట్టుదలతో ఈ ఘనత సాధించిన గణేష్ను అభినందిస్తూ దేశ సేవలో మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండించిన
## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి
- తొగుట మార్కెట్ యార్డు ఆకస్మిక తనిఖీ, కొనుగోలు ప్రక్రియపై సమీక్ష



తొగుట, జూన్ 02 (ప్రజాజ్యోతి):
రైతుకు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయడం తమ కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత అని, రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి రైతులకు సూచించారు. మంగళవారం తొగుట మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేయడానికి కట్టుబడి ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేసి, వర్షాలు ప్రారంభం కాకముందే కొనుగోళ్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేలా కృషి చేస్తున్నామని తెలిపారు. లారీల కొరత ఉన్నప్పటికీ కొనుగోలు ప్రక్రియకు ఎలాంటి ఆటంకం కలగకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని చెప్పారు. రైతులు తీసుకువచ్చిన ధాన్యాన్ని చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని స్పష్టం చేశారు. రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన చెల్లింపులను 72 గంటల్లోనే రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని శ్రీనివాస్ రెడ్డి గారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తొగుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, తొగుట మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొంగరి నర్సింలు, కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, భరత్ తేజ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**– పలు కార్యాలయాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ**






**తాండూరు జూన్ 2 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పలు ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ఘనంగా నిర్వహించారు. తాండూరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ తార సింగ్, ఎస్ టి ఓ కార్యాలయం వద్ద సహాయ ఖజానా అధికారి ఆర్ వెంకటరమణ, ఎంపీడీవో విశ్వప్రసాద్, మండల విద్యాధికారి ఇందు ప్రియా, సబ్ డివిజనల్ వ్యవసాయ అధికారి కె అరుణ, వెటర్నరీ వైద్యురాలు నాన్సీ, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, డి ఎల్ పి ఓ ప్రవీణ్ కుమార్, పంచాయతీరాజ్ శాఖ ఈఈ శ్రీనివాసరెడ్డి, ఆయా కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ సందీప్ కుమార్, మండల వ్యవసాయ అధికారి కొమురయ్య, పి ఆర్ ఏఈ సంతోష్ కుమార్,ఆయా శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఓంకార్ నగర్‌లో తెలంగాణ రాష్ట్ర ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**– బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్**



**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉమ్మడి మియాపూర్ డివిజన్ పరిధిలోని ఓంకార్ నగర్‌లో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకు లక్ష్మణ్ ముదిరాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రటరీ మాణిక్ రావు, సీనియర్ నాయకులు మనోహర్, గణేష్ ముదిరాజ్, విజేందర్ సింగ్, రత్న కుమార్, కుమారస్వామి, పరనంది నాగులు, రాజేష్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బసవ శివ, నాయకులు డేవిడ్, రాము, చోటు రామ్, మహిళా నాయకురాళ్లు లక్ష్మి, సుగుణ, నరసమ్మ, అలాగే కార్యకర్తలు ఎస్. పుల్లయ్య, ఎల్ల స్వామి, శివమణి, అఖిల్, కనకరాజు, జాను, ఈ. పుల్లయ్య, కృష్ణ మోహన్ గౌడ్, సూర్య కుమార్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

## ఘనంగా వీరన్న గుట్టలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**– ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**
**– బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి**

**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని లెక్చరర్స్ కాలనీ డివిజన్ వీరన్నగుట్టలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న ఎమ్మెల్యే, ఉద్యమకారుల చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను కొనియాడుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మరింత అభివృద్ధి సాధించి, ప్రజా సంక్షేమం పెంపొందేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, మహిళలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా కిడ్జీ ప్రీ-స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం

**– బిజెపి జాతీయ నాయకులు పేరాల శేఖర్ జి**



**ఎల్బీనగర్ (ప్రజాజ్యోతి) ప్రతినిధి :** కర్మన్‌ఘాట్‌లోని బైరామల్‌గూడ ప్రాంతంలో ఉన్న కిడ్జీ ప్రీ-స్కూల్ 2026-27 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లను ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు పేరాల శేఖర్ జి.ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో కిడ్స్ జోన్ రావటం ఎంతో సంతోషదాయ కమని అన్నారు అనంతరం యాజమాన్యం నిర్వాహకులు వినయ్ రెడ్డి రాకేష్ మాట్లాడుతూ. ప్లేగ్రూప్, నర్సరీ, జూనియర్ కేజీ, సీనియర్ కేజీ తరగతుల్లో ప్రవేశాలు కొనసాగుతున్నట్లు యాజమాన్యం తెలిపింది. పిల్లల సృజనాత్మకత, వ్యక్తిత్వ వికాసం, ప్రాథమిక విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ ప్రీ-స్కూల్ దుర్గానగర్ కాలనీ సమీపంలోని మాధవనగర్, రోడ్ నెం.1, కర్మన్‌ఘాట్ ప్రాంతంలో ఉంది. అడ్మిషన్లకు సంబంధించి మరిన్ని వివరాల కోసం 98497 21222 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు ముదిరాజ్ గోపాల్ టిఆర్ఎస్ మాజీ డివిజన్ అధ్యక్షులు చీర శ్రీనివాస్ మరియు దుర్గా నగర్ కాలనీ అధ్యక్షులు వంగ జగన్నాథ్ రెడ్డి గౌరవ అధ్యక్షులు పూర్వం వెంకటేష్ రామకృష్ణ చారి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

**– మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి**
**– మల్లాపూర్ జెండా ఎగరవేసిన సర్పంచ్ నరసింహారెడ్డి**






**కొత్తూర్ జూన్ 02 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని ఆయన అన్నారు.వారి పోరాట స్ఫూర్తి వల్లే నేడు మనకు స్వరాష్ట్ర ఫలాలు అందుతున్నాయని, అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా తెలంగాణను సుభిక్షంగా తీర్చిదిద్దడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ విక్రమ్ రెడ్డి,ఉప సర్పంచ్ స్వరూప, వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,వరుణ్ గౌడ్, సురేందర్ రెడ్డి, సంతోష, స్వాతి రాజేష్,జార్జి రెడ్డి,గ్రామస్తులు కృష్ణారెడ్డి, పాపిరెడ్డి, దామోదర్ రెడ్డి, భరత్ రెడ్డి, దయానంద రెడ్డి, పెంటారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సాధనలో కేసీఆర్ త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి : కొప్పుల మహేష్ రెడ్డి





**– ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో అమరవీరులకు ఘన నివాళి**
**– తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించిన మాజీ ఎమ్మెల్యే**

**పరిగి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి పాల్గొని తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పదవులను త్యజించి, ప్రాణాలనూ లెక్కచేయకుండా పోరాడిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమ రథసారథిగా ముందుండి పోరాడిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) సేవలను ఆయన స్మరించారు. పదవులకు రాజీనామా చేయడం, అమరణ నిరాహార దీక్ష చేపట్టడం, ఉద్యమాన్ని ఉధృతం చేయడం వంటి త్యాగాల వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని అన్నారు. జూన్ 2, 2014 తెలంగాణ ప్రజల కల సాకారమైన చారిత్రాత్మక రోజుగా నిలిచిపోయిందని పేర్కొన్న మహేష్ రెడ్డి, మలిదశ తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ చూపిన పట్టుదల, సంకల్పం రాష్ట్ర సాధనకు మార్గదర్శకమైందన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను ప్రతి తరమూ స్మరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు మన ప్రభుత్వ బడి



**పరిగి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** పిల్లల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే మన ఊరు మన బడి అమ్మ ఒడిలాంటి ప్రభుత్వ పాఠశాల లోనే తమ పిల్లలను చేర్పించాలని పరిగి మండలంలోని ప్రాథమిక పాఠశాల మిట్ట కోడూరు ప్రధానోపాధ్యాయులు ఎండి ఉస్మాన్ అలీ తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం పాఠశాలలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం అనంతరం పాఠశాల స్కూల్ పాంప్లెట్స్‌ను బడిబాట కరపత్రాలు అందరికీ పంపిణీ చేస్తూ.. ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రైమరీ తరగతులు ఎల్కేజీ యూకేజీ ప్రారంభించుకోవడానికి ప్రభుత్వపరంగా అనుమతి వచ్చిందని తెలియజేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ పి మాణిక్యం మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించడానికి అలాగే పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఈ విద్యా సంవత్సరం బ్రేక్ ఫాస్ట్, మధ్యాహ్న భోజనము, ఉచిత యూనిఫార్మ్, టెక్స్ట్ బుక్స్ తోపాటు నోట్ బుక్స్ ను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందని తెలియజేశారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ పి.అనిత రాణి మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మన ప్రభుత్వ బడులలో ఫలితాలు వస్తున్నాయని నైతిక విలువలతో పాటు నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బుద్ధదేవ్, గ్రామ కార్యదర్శి శ్రీ బాల్ కిషన్, ఉపసర్పంచ్ శ్రీ మల్లేశం, పాఠశాల ఉపాధ్యాయులు ఏ.కృష్ణయ్య, రాజు, కవిత మేడం, శ్రీనివాస్, శరత్ బాబు, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు, గ్రామ మాజీ సర్పంచ్ జగదీశ్వర్, అంగన్వాడీ టీచర్స్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం

**– గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా**
**– గ్రామపంచాయతీలో జెండా ఎగరవేసిన సర్పంచ్ దయానంద్ గుప్తా**




**కొత్తూర్ జూన్ 02 (ప్రజా జ్యోతి) :** ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని గూడూర్ సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా అన్నారు. మంగళవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా జాతీయ జెండాను ఎగరవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తున్నదని సర్పంచ్ ఉప్పల దయానంద్ గుప్తా చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ దీపిక, డిప్యూటీ సర్పంచ్ మీసాల ఆరోగ్యం, వార్డ్ మెంబర్స్ మీసాల స్వప్న, సదానందం, మైలారం శ్రీదేవి దయానంద్, గట్టు లక్ష్మి చంద్రయ్య, పెండ్లిమడుగు అరవింద్ గౌడ్, మైలారం దేవేందర్, గుండు జ్ఞానేశ్వర్, మోడీ వినోద దర్శన్, అంగన్వాడీ టీచర్స్, ఆశ వర్కర్లు, మహిళా సంఘం ప్రెసిడెంట్,గ్రామస్తులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గచ్చిబౌలి నల్లగండ్లలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కొమిరిశెట్టి సాయిబాబా





**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా శేరిలింగం పల్లి నియోజక వర్గం గచ్చిబౌలి డివిజన్ బిఆర్ఎస్ కార్యాలయం నందు జాతీయ జెండాను ఆవిష్కరించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు,గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా ఈ కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, రాగం హరి శంకర్ యాదవ్, రమేష్ గౌడ్ అంజమ్మ, రాజు ముదిరాజ్, చెన్నం రాజు,శామ్లెట్ శ్రీనివాస్, భిక్షపతి, యాదగిరి, కృష్ణా రావు, లక్ష్మణ్ రావు, తాహెర్, బురాన్, అలీం, లియాకత్, వెంకట్ రెడ్డి, నారాయణ, సురేష్, బాలమణి, రాణి, మాధవి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా నల్లగండ్లలో... తెలంగాణ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా శేరిలింగం పల్లి నియోజకవర్గం నల్లగండ్ల డివిజన్ గౌలిదొడ్డి లో బిఆర్ఎస్ కార్యాలయం నందు జాతీయ జెండాను బిఆర్ఎస్ జెండాను ఆవిష్కరించిన శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా ఈ కార్యక్రమంలో రాగం జంగయ్య యాదవ్, రాగం హరి శంకర్ యాదవ్,రమేష్ గౌడ్ అంజమ్మ, రాజు ముదిరాజ్, శామ్లెట్ శ్రీనివాస్,కృష్ణా రావు, లక్ష్మణ్ రావు, వెంకట్ రెడ్డి, నారాయణ, సురేష్, బాలమణి, రాణి, మాధవి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## సైబరాబాద్ వ్యాప్తంగా నీటి నిల్వలను నివారించేందుకు సమన్వయ చర్యలు





**శేరిలింగంపల్లి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** వర్షాకాల సన్నద్ధత చర్యల్లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్‌తో కలిసి కార్పొరేషన్ పరిధిలోని ప్రధాన నీటి నిల్వలు, వరద ముప్పు ఉన్న ప్రాంతాలను సంయుక్తంగా పరిశీలించారు.రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని చేపడుతున్న సన్నద్ధత చర్యలు, మౌలిక సదుపాయాల మెరుగుదల పనులు మరియు ప్రజా భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను సమీక్షించారు.ఈ సందర్భంగా మల్కం చెరువు,ఖాజాగూడ చెరువు సమీపంలోని రాష్ట్ర ఎన్నికల కమిషన్ భవనం,హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)కొండాపూర్‌లో హర్షా టయోటా షోరూమ్ సమీప ప్రాంతం వంటి నీటి నిల్వలు ఏర్పడే అవకాశం ఉన్న ప్రాంతాలను అధికారులు పరిశీలించారు.ఈ తనిఖీలలో కూకట్‌పల్లి,శేరిలింగంపల్లి జోన్ల జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు, ఇంజినీరింగ్ అధికారులు,ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.వర్షపు నీటి పారుదల వ్యవస్థల మెరుగుదల, నాలాల శుద్ధి పనులు, వరద నివారణ చర్యలు, నీటి నిల్వలు ఏర్పడకుండా చేపడుతున్న ప్రాంతాల వారీ ప్రత్యేక చర్యల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... వర్షాకాలానికి ముందస్తుగా చేపడుతున్న అన్ని పనులను వేగవంతం చేయాలని, సంబంధిత శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని, నీటి నిల్వలకు గురయ్యే ప్రాంతాలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా వర్షపు నీటి పారుదల వ్యవస్థలను మెరుగుపరచడం, నీటి ప్రవాహానికి అడ్డంకులను తొలగించడం,అత్యవసర పరిస్థితుల్లో వేగవంతమైన స్పందనకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.సైబరాబాద్ పోలీస్ కమిషనర్ కూడా వర్షాకాలంలో ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర స్పందన, ప్రజా భద్రతకు సంబంధించి పూర్తిస్థాయి సహకారం అందిస్తామని తెలిపారు. భారీ వర్షాల సమయంలో తలెత్తే సమస్యలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నిరంతర పర్యవేక్షణ,క్షేత్రస్థాయి తనిఖీలు,వివిధ శాఖలతో సమన్వయ చర్యల ద్వారా ప్రధాన నీటి నిల్వల ప్రాంతాలను గుర్తించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతోంది. రానున్న వర్షాకాలాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నగరాన్ని మరింత సన్నద్ధం చేయడంతో పాటు ప్రజల భద్రత,సౌకర్యాలను కాపాడేందుకు కార్పొరేషన్ కట్టుబడి ఉంది అని వారు తెలిపారు.

## నూతన మున్సిపల్ కమిషనర్‌కు బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఘన సన్మానం



**పరిగి, జూన్ 02 (ప్రజాజ్యోతి) :** పరిగి మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా నియమితులై బాధ్యతలు స్వీకరించిన కే.మల్లేష్‌ను బీఆర్ఎస్ కౌన్సిలర్లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సన్మానించారు. మున్సిపాలిటీ అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కౌన్సిలర్లు ఆకాంక్షించారు. కమిషనర్ కూడా ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కౌన్సిలర్లు, మీర్ తాహేర్ అలీ, శివనోళ్ల భాస్కర్, వార్ల రవీందర్, జాక్ రవికుమార్, మీది గడ్డ శ్రీనివాస్, ఆనం ఆంజనేయులు, నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో కొత్తూరు విద్యార్థికి 73వ ర్యాంకు



**కొత్తూర్ జూన్ 02 (ప్రజా జ్యోతి) :** ఇటీవల జరిగిన జేఈఈ అడ్వాన్స్ పరీక్షల ఫలితాలు ఆదివారం అర్ధరాత్రి విడుదలయ్యాయి. ఇందులో కొత్తూరు తండా కు చెందిన పాత్లవత్ రవి నాయక్ చిన్న కుమారుడు గౌతం ఆల్ ఇండియా ఎస్టి కేటగిరీలో 73వ ర్యాంకు సాధించాడు. ఐఐటీలో సీటు సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఈ సందర్భంగా గౌతమ్ వివరించారు. కుమారుడికి ర్యాంకు రావడం పై భారాస పార్టీకి చెందిన రవి నాయక్ హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ

**– మాజీ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్**



**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తపేట డివిజన్ పరిధిలోని న్యూ నాగోల్‌లో డివిజన్ అధ్యక్షుడు మంచి రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయకోటి పవన్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను స్మరించిన ఆయన, రాష్ట్ర అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. అనంతరం “అమ్మ పేరు మీద మొక్క” కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వీరన్న గుట్టలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం

**– ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**
**– బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి**



**ఎల్బీనగర్ (ప్రజాజ్యోతి) ప్రతినిధి**
ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని లెక్చరర్స్ కాలనీ డివిజన్ వీరన్నగుట్టలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిం చారు. బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్న ఎమ్మెల్యే, ఉద్యమకారుల చేతుల మీదుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన ఉద్యమకారుల సేవలను కొనియా డుతూ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ మరింత అభివృద్ధి సాధించి, ప్రజా సంక్షేమం పెంపొందేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, మహిళలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వేములవాడకాంగ్రెస్పార్టీఆధ్వర్యంలోతెలంగాణఆవిర్భావదినోత్సవము వేడుకలు

వేములవాడ,జూన్,2:ప్రజాజ్యోతి

వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ మధు ఆధ్వర్యంలో మంగళవారం రోజున పట్టణంలోని అమరవీరుల స్థూపం దగ్గర జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల వాంఛ తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని సోనియాగాంధీ వల్లనే తెలంగాణ ఇవ్వడం జరిగిందని వారన్నారు.. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు తెలంగాణ



ఉద్యమకారులను మోసం చేసింది అనిఅన్నారు తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారికి అండగా ఉండి శ్రీకాంతాచారి తల్లికి కార్పొరేషన్ లో పదవి ఇవ్వడం కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందని వారు గుర్తు చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, కౌన్సిలర్ లు తోటరాజు, కొండ శేఖర్ అన్నారం శ్రీనివాస్, ఇప్పపుల అజయ్, రామతీర్థపు హరీష్, కో ఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్ నాయకులు పులి రాంబాబు గౌడ్, ముప్పిడి శ్రీనివాస్ ముప్పిడి శ్రీధర్, దాడి మల్లేశం, జడల శ్రీనివాస్, కుతాడి రాజేశం, లింగంపల్లి కిరణ్, వరజి మల్లేశం తదితరులు ఉన్నారు..

## సమ్మర్ క్యాంపు విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ

ఇల్లంతకుంట జూన్ 2(ప్రజజ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ వారి అనుమతితో గత నెల రోజుల నుండి నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమంలో భాగంగా సుమారు 20వేల రూపాయల విలువగల 60 మంది విద్యార్థులకు కరీంనగర్ లోని నోవా హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ రఘురాం రెడ్డి స్థానిక సర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి క్రీడా దుస్తులను మంగళవారం రోజున బహుకరించారు అనంతరం సర్పంచ్ బద్ధం శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు క్రీడల్లో రాణించాలని గ్రామీణ విద్యార్థులకు వేసవి శిక్షణ



శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని క్రీడలు భవితకు నిచ్చెన లాంటివని సమ్మర్ క్యాంపును విద్యార్థులు వినియోగించుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మేకల పావని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బట్టు పద్మ శ్రీనివాస్ ఉప సర్పంచ్ రావుల శ్రీకాంత్ గౌడ్ వార్డు సభ్యులు వ్యాయామ ఉపాధ్యాయులు సానబాబు మరియు ఉపాధ్యాయ బృందము సీనియర్ క్రీడాకారులు విద్యార్థులు పాల్గొన్నారు

## బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చొప్పదండి, జూన్ 2 (ప్రజాజ్యోతి):

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చొప్పదండి బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరుల త్యాగాలనుస్మరించు కున్నారు. జిల్లా బిజెపి కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన ఉద్యమ స్ఫూర్తిని గుర్తుచేసుకుని,



అమరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం సమిష్టిగా పనిచేయా ల్సిన అవసరాన్ని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి చల్లా అనూష్,జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటిశివశంకర్ ,జిల్లా నాయకులు మంచికట్ల మల్లేష్,జిల్లా బీజేఎం ప్రధాన కార్యదర్శి సంగ నరేష్ ,జిల్లా బీజేఎం కార్యదర్శి గుర్రం సమర్ రెడ్డి,పట్టణ మాజీ అధ్యక్షుడు బత్తిని ప్రశాంత్,పట్టణ ఉపాధ్యక్షుడు తడూరి రామకృష్ణ,సిరిపురం గంగారం,అర్ధవెల్లి శ్రీనివాస్,అనుకారి సాయికృష్ణ,ఓబీసీ మోర్చా అధ్యక్షుడు అమరగొండ తిరుపతి,ఎస్సీ మోర్చ్ అధ్యక్షుడు కొత్తూరి అశోక్,కిసాన్ మోర్చా అధ్యక్షుడు కల్లెం మనీష్ రెడ్డి ,కోటగిరి ప్రశాంత్,ఎగురుల అంజయ్య,పెంచికలఅజయ్,కళ్యాణ్,రాజేందర్,ఆదిత్య ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### సుష్మా స్వరాజ్ ను స్మరించుకున్న బీజేపీ నేతలు

చొప్పదండి, జూన్ 2( ప్రజాజ్యోతి):

జూన్ 2, తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో ఆర్నకొండ గ్రామంలో జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమానికి బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి రూరల్ మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ మాట్లాడుతూ కాకినాడ తీర్మానం నుంచి పార్లమెంటులో



తెలంగాణ బిల్లు ఆమోదించే వరకు భారతీయ జనతా పార్టీ నేత సుష్మా స్వరాజ్ అద్వితీయ కృషి చేశారని, తెలంగాణ ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ పాత్ర ఎనలేనిదని కొనియాడారు.కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, ఉపసర్పంచ్ నాగసముద్రాల సాయికిరణ్, కార్యదర్శులు కాగిత సాయి, ఐద మారుతి, సోషల్ మీడియా కన్వీనర్ గుండె వెంకటేష్, బూత్ అధ్యక్షులు చీకట్ల శ్రీకాంత్, తాళ్లపల్లి రవి, నాయకులు రాపల్లి శ్రీనివాస్ ,పాలోజి వెంకటరమణ, రాములు ,గుంట ఐలయ్య, ఇరుకుల్ల రాజు, లచ్చయ్య, మల్లయ్య, తమ్ముడి రాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శం

**మహాలక్ష్మి పథకంతో మహిళలకు భారీ లబ్ధి**
**ధాన్యం కొనుగోళ్లలో రికార్డు**
**కొత్త రేషన్ కార్డులు - సన్న బియ్యం పంపిణీ**
**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

కరీంనగర్ బ్యూరో, జూన్ 2 (ప్రజాజ్యోతి )

12 ఏళ్ల తెలంగాణ ప్రస్థానంలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికే ఆదర్శంగా ఎదుగు తోందని రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకునికరీంనగర్ లోని పోలీస్ పేరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించి పోలీస్ ల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా ప్రజలకు రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం అడ్లూరి మాట్లాడుతూ జిల్లాలో ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక కింద 3,506 ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించి, 2,913 పెండింగ్ ఫైళ్లను పరిష్కరించినట్లు తెలిపారు. మెగా జాబ్ మేళా ద్వారా 292 మందికి ఉద్యోగాలు కల్పించామని చెప్పారు. మహాలక్ష్మి పథకంతో మహిళలకు భారీ లబ్ధి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ద్వారా జిల్లాలో 7.39 కోట్ల ప్రయాణాలకు రూ.334 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం కింద 1.58 లక్షల మంది లబ్ధిదారులకు 9.23 లక్షల సిలిండర్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. గృహజ్యోతి పథకంతో జీరో విద్యుత్ బిల్లులు 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు అందజేస్తున్నామని, 1.73 లక్షల కుటుంబాలు రూ.153 కోట్ల లబ్ధి పొందాయని తెలిపారు. రైతు భరోసాతో రైతులకు అండ రైతుభరోసా పథకం ద్వారా





1.93 లక్షల మంది రైతులకు రూ.143.35 కోట్ల ఆర్థిక సహాయం అందించామని పేర్కొన్నారు. రైతు బీమా కింద 267 కుటుంబాలకు రూ.13.35 కోట్ల పరిహారం చెల్లించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో వేగవంతమైన పురోగతి జిల్లాలో 10,114 మంది లబ్ధిదారులను ఎంపిక చేయగా, 7,076 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, 2,081 మంది గృహప్రవేశం పూర్తి చేసుకున్నారని వెల్లడించారు. ధాన్యం కొనుగోళ్లలో రికార్డు రబీ సీజన్‌లో 319 కొనుగోలు కేంద్రాల ద్వారా 2.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.554 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. 23,710 మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కూడా కొనుగోలు చేశామని చెప్పారు. కొత్త రేషన్ కార్డులు – సన్న బియ్యం పంపిణీ జిల్లాలో 45,920 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి, 96,775 మందిని కొత్తగా చేర్చినట్లు తెలిపారు. ప్రతి నెల 3.20 లక్షల కుటుంబాలకు 6,021 మెట్రిక్ టన్నుల సన్న బియ్యం పంపిణీ జరుగుతోందన్నారు. మహిళా సంఘాలకు కోట్ల రూపాయల రుణాలు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా మహిళా సంఘాలకు రూ.164 కోట్లకు పైగా బ్యాంకు రుణాలు అందించామని తెలిపారు. గ్రామీణ మహిళా సంఘాలకు కూడా రూ.3 కోట్ల రుణాలు మంజూరు చేసినట్లు చెప్పారు.జిల్లాలో ఎస్ఎస్సీ పరీక్షల్లో 98.57 శాతం ఉత్తీర్ణత నమోదైందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచి 58 ప్రీ–ప్రైమరీ పాఠశాలలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.2,535 మంది ఎస్సీ విద్యార్థులకు వసతి గృహాల్లో ప్రవేశం కల్పించామని, 29,240 మంది బీసీ విద్యార్థులకు రూ.74.43 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందించినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ ద్వారా 52 వేల మందికి చికిత్స రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో 52,116 మందికి ఉచిత వైద్య సేవలు అందించగా, ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.139 కోట్లు వ్యయం చేసినట్లు వెల్లడించారు. అంగన్‌వాడీ సేవలు – గర్భిణీలు, చిన్నారులకు పోషకాహారం 777 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 7,579 మంది గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ భోజనం, 46,069 మంది చిన్నారులకు పోషకాహారం అందిస్తున్నట్లు తెలిపారు. అందరి సహకారంతో అభివృద్ధి జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, ప్రజలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.[17:05, 02/06/2026] +91 83339 98076: ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, తెలంగాణ ఉద్యమకారులు, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు డీలర్లు సరైన సూచనలు ఇవ్వాలి

**జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**

కరీంనగర్ బ్యూరో, జూన్ 2( ప్రజాజ్యోతి )

విత్తనాలు, ఎరువుల కోసం వచ్చిన రైతుకు ఇన్ పుట్ డీలర్లు సరైన సలహాలు, సూచనలు



ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇన్ పుట్ డీలర్లకు వ్యవసాయ విస్తరణ సేవల డిప్లమా కోర్సు (DAESI) ముగింపు కార్యక్రమం జిల్లా కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకు సమావేశ మందిరంలో జరిగింది. 40 మంది డీలర్లకు 48 వారాల పాటు ఈ శిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో డీలర్లను వివిధ పరిశోధన కేంద్రాలకు, వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎక్కువగా డీలర్లని నమ్ముతారని, అందువల్ల రైతుల ద్వారా డీలర్లకు సరైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకుగాను ఈ శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వపరమైన అవసరాలు, సూచనలు రైతుల వరకు చేరేందుకు డీలర్లు వారధిలా నిలవాలని అన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు విక్రయించాలని, వాతావరణ అంచనాలను పరిస్థితులను వివరించాలని తెలిపారు. రైతు వేదికల్లో జరిగే సమావేశాలకు హాజరై ఎరువుల గురించిన అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతు ఎంత ముఖ్యమో డీలర్లు అంతే ప్రధానమని అన్నారు. డీలర్లను రైతులు నమ్ముతారని, వారి సలహాలను రైతులు తప్పనిసరిగా పాటిస్తారని తెలిపారు.విడిగా విత్తనాల విక్రయం, గడువు తేదీ ముగిసిన ఎరువులు, విత్తనాలు, నకిలీ పురుగు మందులు విక్రయించరాదని అన్నారు. రైతుకు లాభం చేకూర్చే సూచనలు ఇస్తూ నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. శిక్షణలో ఉత్తీర్ణత సాధించిన 36 మందికి సర్టిఫికెట్లు అందజేశారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఆత్మ పిడి చత్రు నాయక్, పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాంప్రసాద్, టి ఆర్ వి కే కోఆర్డినేటర్ హరికృష్ణ, దేశీ ప్రోగ్రాం ఫెసిలిటేటర్ మమత, రైతు శిక్షణ కేంద్రం ఏ డి ఏ ఉషారాణి, ఏ ఈ ఓ ప్రణీత, కెవికె శాస్త్రవేత్తలు విజయ్, మహేష్ పాల్గొన్నారు.

## ఇల్లంతకుంట లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ఇల్లంతకుంట జూన్ 2(ప్రజాజ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్క రించుకుని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ 14 ఏళ్ల పాటు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాటం, వందల మంది అమరుల ప్రాణ త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావం కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాకుండా, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపు నిచ్చారు. తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు. గత పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, యువత ఉపాధి, మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. కేసీఆర్



నాయకత్వంలో తెలంగాణ వ్యతిరేకుల కుట్రలను చేదిద్దాం...మన తెలంగాణను రక్షించుకుందాం అనే నినాదంతో నిరంతరం ఉద్యమిస్తామని..మనసా,వాచా, కర్మణా ప్రతిజ్ఞ చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కట్ట వెంకట్ రెడ్డి, కేవీఎన్ రెడ్డి, ఉడుతల వెంకన్న, కంటం రాములు, బిల్లవేని పర్శరాం, బొల్లం వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఎండి. సాదుల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కూనవోయిన రఘు,కదురు శేఖర్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల శ్రీనివాస్, బీమారి చంద్రయ్య, నాగుల సాయిప్రసాద్, గుంటి మధు, ర్యాగటి రమేష్, కొట్టే వెంకన్న, రాంభూపాల్ రెడ్డి, ఆనంద్,మాంకాల బాబు, దయ్యాల మహేష్, కళ్యాణం నర్సయ్య, ఎండి.సలీం, మామిడి తిరుపతి, ప్రేమ్, పందిళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం

చొప్పదండి, జూన్ 2 (ప్రజాజ్యోతి):

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్క రించుకుని చొప్పదండి ఎంఎల్ఏ క్యాంప్ కార్యాలయంలో శాసన సభ్యులు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మేడిపల్లి సత్యం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎంతో మంది అమరవీరుల త్యాగాలు, కోట్లాది మంది ప్రజల దశాబ్దాల పోరాటాల

ఫలితంగా మనకు తెలంగాణ సాకారం అయిందని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ, ఎన్నో విజయాలను సాధిస్తూ ముందుకు సాగుతోందని చెప్పారు. మన చరిత్ర చాలా గొప్పది, నిజాం పాలన నుండి మొదలుకొని, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం వరకు మన పూర్వీకులు చూపిన తెగువ,ఆత్మాభిమానం మనకు ఎంతో స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. మలిదశ ఉద్యమంలో ప్రాణాలర్పిం చిన అమరుల త్యాగాలు ఎప్పటికీ చిరస్మర ణీయం అని ,జూన్ 2, 2014న భారతదేశంలో 29వ రాష్ట్రంగా మన తెలంగాణ అవతరించింది అని అన్నారు. ప్రజా ప్రభుత్వం లో రేవంత్ రెడ్డి



ఆద్వర్యం లో విద్య, వ్యవసాయం, సంక్షేమం,ఐటీ, పారిశ్రామిక రంగాలలో అద్భుతమైన ప్రగతిని సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని తెలియజేశారు. కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు, మున్సిపల్ చైర్ పర్సన్,వైస్ చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ చైర్మన్,కౌన్సిలర్ లు,వివిధ గ్రామ సర్పంచ్ లు, ఉప సర్పంచులు,వార్డ్ సభ్యులు, మాజీ ప్రజా ప్రతినిధులు,మార్కెట్ కమిటీ పాలక వర్గం,గ్రామ శాఖ అధ్యక్షులు,మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మొలంగూర్ గ్రామపంచాయతీలో అంబరాన్నంటిన తెలంగాణ సంబురాలు - జాతీయ జెండా ఆవిష్కరణ.

శంకరపట్నం:జూన్ 2 (ప్రజా జ్యోతి)

కరీంనగర్ జిల్లాశంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జూన్ 2న వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పూదరి రాజు ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ జూన్ 2, 2014న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించింది. ఎందరో అమరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న రాష్ట్రంలో నేడు సంక్షేమ పథకాలు అప్పటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు రైతుబంధు, దళితబంధు, కల్యాణలక్ష్మి, ఆసరా పింఛన్లతో ప్రతి ఇంటికి లబ్ధి చేరింది అని అన్నారు. గ్రామ పాఠశాల విద్యార్థులు తెలంగాణ ఉద్యమ గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. హరితహారంలో భాగంగా గ్రామంలో మొక్కలు నాటారు. ప్రజలకు మిఠాయిలు, పండ్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సర్పంచు పూదరి రాజు ఉప సర్పంచ్ సింగిరెడ్డి సుభాష్ వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు అనూష శ్రీనివాస్ మాజీ ఎంపిటిసి రాజు కారోబారి మొగిలి పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, గ్రామ పెద్దలు, యువజన సంఘం నాయకులు, మహిళలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహణ

**సైదాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో**

**జాతీయ జెండా ఆవిష్కరించిన చైర్మన్ దొంత సుధాకర్**

సైదాపూర్: జూన్ 2 (ప్రజా జ్యోతి)

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం సైదాపూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా



నికి ముఖ్య అతిథిగా హాజరైన ఏఎంసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంత సుధాకర్ జాతీయ జెండాను ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా చైర్మన్ దొంత సుధాకర్ మాట్లాడుతూ, త్యాగధనుల పోరాట ఫలితంగా సిద్ధించిన తెలంగాణ రాష్ట్రం, నేడు ప్రగతి పథంలో ముందుకు సాగుతోంది. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోంది. మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలను మెరుగుపరుస్తు న్నాము అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకు న్నారు. రైతుల అభివృద్ధికి, మండలంలోని వ్యవసాయ రంగం బలోపే తానికి తమ వంతు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ న్యాదండ్ల రాజ్ కుమార్ ,సింగిల్ విండో చైర్మన్ కొత్త తిరుపతి రెడ్డి సీనియర్ నాయకులు గుండారపు శ్రీనివాస్ ,కొండల్ రెడ్డి ,స్పెషల్ గ్రేడ్ సెక్రెటరీ AMC వి,సుచిత్ర మేడం,

మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల సాయికుమార్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,సోషల్ మీడియా విభాగం,AMC డైరెక్టర్లు& తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

- పలుచోట్ల జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రాగమయి
- అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ



**సత్తుపల్లి జూన్02(ప్రజా జ్యోతి)** తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పలుచోట్ల హాజరై మంగళవారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అమరవీరుల స్తూపం, మున్సిపల్ కార్యాలయం లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.



ముందుగా అమరవీరులకు పూలమాలలు వేసి,ఘన నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఆరు శతాబ్దాల సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ సాధించారని, ఎందరో మహానుభావులు, పోరాటాలు చేసి బలిదానాలు చేసి, ఆత్మహత్యలకు పాల్పడి, తెలంగాణ కోసం ఎనలేని కృషి చేశారని,వారందరికీ నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్న తర్వాత అభివృద్ధికి తిరుగుండదని,ప్రత్యేక పరిపాలన ఉంటుంది కాబట్టి,తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, వార్డ్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### నాగులవంచ పంచాయతీ కార్యాలయంలో
## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చింతకాని జూన్ 02 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని నాగులవంచ గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జాతీయ గీతాలాపన,జాతీయ జెండావిష్కరణలతో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో భాగంగా సర్పంచ్ నారగాని రాంబాయి జాతీయ జెండా ఆవిష్కరించి,ఆవిర్భావ శు భాకాంక్షలు తెలియజేశారు అనంతరం వారు మాట్లాడుతూ.. దశాబ్దాల సుదీర్ఘ పోరాటం మరియు ప్రజల ఆకాంక్షల ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ భారతదేశంలో 29వ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించిందని, ఎందరో అమరవీరుల, విద్యార్థుల, ఆత్మ సమర్పణలు, ఉద్యమకారుల, సుదీర్ఘ పోరాటాలకు స్ఫూర్తి. ఈరోజు ప్రతీకగా నిలుస్తుందని సర్పంచ్ నారగాని రాంబాయి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అంబటి శరత్ కుమార్, గ్రామ పంచాయతీ సెక్రెటరీ బుద్దె చిరంజీవి, వార్డ్ సభ్యులు కంభం సునీత,గంధం ఇందిర, బైరు రేణుక, అన్నెపోగు రవి, గురీజాల



జయకుమార్, గ్రామ పెద్దలు ఆలస్యం బసవయ్య, సామినేని అప్పారావు, ముత్తినేని వెంకటేశ్వర్లు, వెచ్చా మంగపతి రావు, ఆలస్యం రవి, కందరబోయిన కొండలు, గంధం కృష్ణ, గార్లపాటి కాంతారావు, అంగన్వాడీ టీచర్స్, ఆశా వర్కర్స్, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### తిమ్మినేనిపాలెం గ్రామంలో
## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చింతకాని జూన్02 ప్రజాజ్యోతి** మండల పరిధిలోని తిమ్మినేనిపాలెం గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ కొమ్ము ప్రభు జాతీయ జెండా ఆవిష్కరించి, ఆవిర్భావ శుభాకాంక్షలు తెలియజేశారు తరువాత మొక్కలు నాటడం జరిగింది వారు మాట్లాడుతూ..దశాబ్దాల సుదీర్ఘ పోరాటం మరియు ప్రజల ఆకాంక్షల ఫలితం గా 2014జూన్, 2న తెలంగాణ భారతదేశంలో 29వ ప్రత్యేక రాష్టం,గా అవతరించిందని, ఎందరో అమరవీరుల త్యాగాల, విద్యార్థుల, ఆత్మ సమర్పణలు, ఉ ద్యమకారుల,సుదీర్ఘ పోరాటాలకు స్ఫూర్తి, ఈరోజు ప్రతీక గా నిలుస్తుందని సర్పంచ్ కొమ్ము ప్రభు గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూచిపూడి బుచ్చిబాబు వార్డ్ సభ్యులు షేక్ మీరా సాహెబ్ గ్రామ సెక్రెటరీ గండు శశికళ గ్రామ పెద్దలు మాజీ సర్పంచ్ షేక్ అబ్దుల్ నబి కూచిపూడి సురేష్ షేక్ మదర్ ఆళ్ల శ్రీనివాసరావు బద్రి కాశి ఆళ్ల మాధవరావు బండి యాకోబు నంద్యాల అప్పారావు పృద్వి శ్రీనివాసరావు షేక్ ఖాసిం అంగన్వాడీ






టీచర్స్,ఆశ వర్కర్స్ గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

### మండల వ్యాప్తంగా
## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

**చింతకాని జూన్02 ప్రజాజ్యోతి :** మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిషరించారు.అమరుల త్యాగాలను స్మరిస్తూ జై తెలంగాణ అంటూ నినదించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణను దేశంలో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెట్టాలని నిధులు,నీళ్ళు





నియామకాలు కోసం జరిగిన పోరాటం ఉద్యమాన్ని గుర్తుచేసుకుని అమరుల త్యాగాలు ఆశయాల సాధనకు కృషి చెయ్యాలని పలువురు అభిప్రాయం వ్యక్తంచేశారు.

**ప్రభుత్వ కార్యాలయాల్లో వేడుకలు**

తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాబ్జీ ప్రసాద్ కార్యాలయ సిబ్బంది, చింతకాని పోలీస్ స్టేషన్లో ఎస్.ఐ వీరేందర్ తన సిబ్బందితో కలసి వేడుకల్లో పాల్గొన్నారు,మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అల్తాఫ్, సూపర్వైజర్ కృష్ణారావు,నాగులవంచ గ్రామపంచాయతీ సర్పంచ్ నారగాని రాంబాయి,నేరడ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ దుసరి నేతాజీ, పందిళ్ళపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వత్సవాయి పద్మ, తిమ్మినేనిపాలెం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కొమ్ము ప్రభు,పంచాయతీ కార్యదర్శి శశికళ,గ్రామ పెద్దలు షేక్ మదార్, ఆళ్ళ శ్రీనివాస్ రావు,బద్రి కాశి ఆశ కార్యకర్తలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం ఎమ్మెల్యే రాగమయి

- రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లను విడుదల చేసిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి జూన్02(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయించి,నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుల గృహప్రవేశాలు పూర్తి చేసిన అనంతరం,రెండో విడత ఇందిరమ్మండ్లను, రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రెండో విడత ఇళ్లను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మంగళవారం స్థానిక క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు. మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి,సదాశివునిపాలెం, యాతాలకుంట,గంగారం గ్రామాల్లో గల అత్యంత నిరుపేదలను పరిశీలించి, వారికి మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుంది అని, ఒక విడత ఇచ్చి,రెండో విడత కూడా వెంటనే ఇస్తున్నారు అంటే అభివృద్ధికి దోహదపడుతున్నారని, తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్



రెడ్డికి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముందు ముందు కూడా ఇదే తరహాలో అభివృద్ధి,సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించి,రాష్ట్రంలోనే సత్తుపల్లి నియోజకవర్గంను అగ్రగామి స్థితిలోకి తీసుకురావటానికి కచ్చితమైన ప్రయత్నం చేస్తానని అన్నారు. ఈ



కార్యక్రమంలో ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగఫలం తెలంగాణ

- పోరాడి సాధించుకున్నాం అభివృద్ధిలో అగ్రభాగాన నిలుపుకుందాం
- ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని రంగాలలో పురోగతి సాధించాం: జారే ఆదినారాయణ, ఎమ్మెల్యే,
- నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**అశ్వారావుపేట, జూన్ 02, ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్రం అమరవీరుల త్యాగఫలమని, ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా రాష్ట్రాన్ని సాధించుకున్నామని అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం అన్ని రంగాలలో తెలంగాణ గణనీయమైన పురోగతి సాధించిందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్ల విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీరు, తాగునీరు, విద్యుత్ తదితర రంగాలలో విశేష మార్పులు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, పోరాడి సాధించుకున్న తెలంగాణను అభివృద్ధిలో అగ్రభాగాన నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పాటుతో ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు అమలు కావడంతో ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడుతున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్ తరాలకు సుస్థిరమైన, అభివృద్ధి చెందిన తెలంగాణను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జూపల్లి శశికళ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్, పార్టీ మండల అధ్యక్షులు చిన్నంశెట్టి సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ దీపక్ రెడ్డి, తుమ్మ రాంబాబు, తాడేపల్లి రవి, జూపల్లి ప్రమోద్,పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేసి ప్రాణదాతలుగా మారండి

- సేవాభావం పెంపొందించుకుంటూ సమాజ సేవలో యువత ముందుండాలి: ఎమ్మెల్యే జారే ఆదినారాయణ
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే
- నూతన 100 పడకల పరిశీలన, అధికారులతో సమీక్ష

**అశ్వారావుపేట, జూన్ 02, ప్రజాజ్యోతి :** రక్తదానం ద్వారా ప్రాణాలను కాపాడే ప్రాణదాతలుగా యువత ఎదగాలని, సేవా భావాన్ని పెంపొందించుకుంటూ సమాజ సేవలో ముందుండాలని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పిలుపునిచ్చారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అశ్వారావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సోమవారం ఎమ్మెల్యే జారే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రక్తదానం



మహాదానమని, అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతోమంది ప్రాణాలను రక్షిస్తుందని అన్నారు. యువత సామాజిక బాధ్యతను గుర్తించి స్వచ్ఛందంగా రక్తదాన కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో సానుకూల మార్పులు తీసుకురావచ్చని, రక్తదానం చేయడం వల్ల దాత ఆరోగ్యానికి కూడా ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వంటి ప్రత్యేక సందర్భాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో



ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, యువకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు పాల్గొని రక్తదానం చేశారు.

**100 పడకల నూతన ఆసుపత్రి పరిశీలన అధికారులతో సమీక్ష**

నిర్మాణంలో ఉన్న వంద పడకల నూతన ప్రభుత్వ



ఆసుపత్రిని ఎమ్మెల్యే జారే మంగళవారం పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్య సిబ్బంది అవసరాలు, మౌలిక సదుపాయాల కల్పన తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్ష



నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి భవన నిర్మాణ పనుల నాణ్యతను ఎమ్మెల్యే పరిశీలించి, ఇంకా మిగిలి ఉ న్న పనుల పురోగతిపై అధికారులను అడిగి



తెలుసుకున్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఆసుపత్రిని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అవసరమైన వైద్య పరికరాలు, సిబ్బంది నియామకం, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమకూర్చి ఆసుపత్రిని ప్రజలకు ఉ పయోగపడేలా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు.



నిర్మాణ పనులను నాణ్యతతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అధికారులు ఆసుపత్రి నిర్మాణం, మిగిలిన పనుల వివరాలను ఎమ్మెల్యేకు వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ జూపల్లి శశికళ, రమేష్, మున్సిపల్ కమిషనర్ దీపక్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, కౌన్సిలర్లు నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



### కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ
## అధికారిణిగా వసంతి బాధ్యతల స్వీకరణ

**కొత్తగూడెం కలెక్టరేట్, జూన్02,(ప్రజాజ్యోతి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన జిల్లా విద్యాశాఖ అధికారిణిగా వాసంతి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా విధులలో చేరిన జిల్లా విద్యా శాఖాధికారిణి వాసంతిని జిల్లా విద్యాశాఖా కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రసాద్, కార్యాలయ సిబ్బంది పుష్ప గుచ్చంతో స్వాగతం పలికారు, బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఆమె జిల్లా కలెక్టర్ అంకిత్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు సంకేతంగా జిల్లా కలెక్టర్ కు పూల మొక్కను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. జిల్లాలో విద్యా ప్రమాణాల మెరుగుదల, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల విద్యా ఫలితాల పెంపు, ప్రభుత్వ విద్యా కార్యక్రమాల సమర్థవంతమైన అమలుకు ప్రత్యేక కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.






### శివసాయినగర్‌లో
## ద్విచక్ర వాహనం చోరీ

ఇంటి ముందు పార్కింగ్ చేసిన వాహనం అపహరణ

**సత్తుపల్లి జూన్02(ప్రజా జ్యోతి)** పట్టణంలోని కాకర్లపల్లి రోడ్ లో గల శివ సాయి నగర్ అపార్ట్మెంట్లో




ఇంటి ముందు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం చోరీకి గురైన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాధితుడు దండు రవి వర్మ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం రాత్రి తన వ్యక్తిగత పనులు ముగించుకొని రాత్రి సమయంలో ఇంటిముందు తన ద్విచక్ర వాహనం సుజుకి యాక్సెస్, 2022 మోడల్ టీఎస్ 04 ఎఫ్/హెచ్ 0505 అను తన ద్విచక్ర వాహనాన్ని సోమవారం రాత్రి 12:00 గంటలకి ఇంటి ముందు పార్కింగ్ చేసి,లోపలికి వెళ్ళాడు. తెల్లవారి పొద్దున ఉదయం 06:00 గంటలకి చూడగా బైక్ చోరీకి గురైనట్లు గమనించాడు. స్థానిక పోలీస్ స్టేషన్లో బైక్ ఎత్తుకెళ్లారని బాధితుడు ఫిర్యాదు చేసినాడు.

## సదాశివపేటలో ఘనంగా 'ఇందిరా మహిళా శక్తి' చీరల పంపిణీ

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: సదాశివపేట మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. 1వ వార్డు కౌన్సిలర్ ఫణి కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, వార్డులోని



పేద మహిళలకు ఈ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఫణి కృష్ణ మాట్లాడుతూ... గతంలోనూ మహిళల సంక్షేమానికి, నేతన్నల అభ్యున్నతికి బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని గుర్తుచేశారు. ఏ సంక్షేమ పథకం ద్వారా లబ్ధి చేకూరినా, ఆ పథకాల ఫలాలు ప్రతి పేద మహిళా ఇంటికి చేరేవరకు బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులుగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని హామీ ఇచ్చారు.ఈ చీరల పంపిణీ కార్యక్రమం పూర్తిగా పారదర్శకంగా జరగాలని కోరుకుంటూ, చీరలను అందుకుంటున్న ఆడబిడ్డలందరికీ ఆయన తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్కిల్ కార్యాలయంలో అవతరణ దినోత్సవ వేడుకలు

రంగారెడ్డి జూన్ 2 (ప్రజా జ్యోతి)





తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్ నగర్ డిప్యూటీ కమిషనర్లు , స్వామి శ్రీనివాస్, శ్రీకాంత్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సరూర్నగర్ శానిటేషన్ సిబ్బంది కి వారి అంకిత సేవాభావాన్ని గుర్తించి బెస్ట్ వర్కర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి శ్రీనివాస్, డి ఈ సి హెచ్ చందన, డి ఈ విజయ్ కుమార్, వెటర్నరీ డాక్టర్, జవాన్లు మరియు ఎస్ ఎఫ్. ఏ.లు పాల్గొన్నారు.

## బీజేపీకి సింగం అన్నామలై గుడ్‌బై!

మొదటిపేజీ తరువాయి..

నితిన్ నబీన్, జాతీయ ప్రధాన కార్యదర్శి బి.ఎల్. సంతోష్‌లను కలిసి తన 5 పేజీల రాజీనామా లేఖను సమర్పించారు. కొద్ది రోజులుగా అన్నామలై తదుపరి అడుగులపై సాగుతున్న ఉత్కంఠకు ఈ నిర్ణయంతో తెరపడింది. గత ఆరేళ్లుగా తమిళనాట బీజేపీకి 'స్టార్' ఇమేజ్ తెచ్చిన అన్నామలై, తాజాగా పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కలిసి రాజీనామా లేఖను అందజేశారు. ఐదు పేజీల సుదీర్ఘ లేఖలో ఆయన పార్టీ కేంద్ర నాయకత్వంతో తనకు ఉన్న వ్యూహాత్మక విభేదాలను స్పష్టంగా ప్రస్తావించినట్లు తమిళ మీడియా వర్గాలు చెబుతున్నాయి. ప్రత్యేకించి ఇటీవలి శాసనసభ ఎన్నికల్లో ఏఐఏడీఎంకే తో పొత్తు పెట్టుకోవాలన్న ఢిల్లీ పెద్దల నిర్ణయంపై ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బీజేపీ స్వతంత్రంగా ఎదగాలని తాను కోరుకుంటే, అధిష్ఠానం మాత్రం ద్రావిడ పార్టీలపై ఆధారపడటాన్ని ఆయన జీర్ణించుకోలేకపోయారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక, సీట్ల కేటాయింపులో అన్నామలై అభిప్రాయాలను కేంద్ర నాయకత్వం పక్కన పెట్టింది. తనకు కేవలం ఆరు స్థానాల బాధ్యతలు మాత్రమే అప్పగించడంపై ఆయన తీవ్ర అసంతృప్తి చెందారు. ఫలితంగా జరిగిన ఎన్నికల్లో బీజేపీ కేవలం ఒక్క స్థానానికే పరిమితం కావడం, పార్టీ ఘోర పరాజయం పాలుకావడంతో అన్నామలై వాదన నిజమైంది. బీజేపీలో తనకు తగినంత స్వేచ్ఛ, భవిష్యత్తు లేవని భావించిన ఆయన, సుదీర్ఘ చర్చల అనంతరం కమలం గూటి నుంచి బయటకు రావడమే ఉత్తమమని భావించారు.అన్నామలై రాజకీయాల నుంచి తప్పుకోవడం లేదు, పైగా మరింత దూకుడు పెంచబోతున్నారు. రాబోయే ఉపఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా లేదా సరికొత్త వేదిక ద్వారా పోటీ చేసేందుకు ఆయన సన్నాహాలు చేసుకుంటున్నారు. రాబోయే 6 నుంచి 8 నెలల కాలంలో ఒక కొత్త ప్రాంతీయ పార్టీని స్థాపించే యోచనలో ఆయన ఉన్నారు. తమిళ అస్థిత్వం – జాతీయ దృక్పథం అనే సరికొత్త స్లోగన్‌తో, ఒక సెక్యులర్ ప్లాట్‌ఫామ్‌ను సిద్ధం చేయడమే ఆయన తదుపరి కార్యాచరణగా తెలుస్తోంది. ప్రముఖ నటుడు విజయ్ రాజకీయ అరంగేట్రం చేసి ఘనవిజయం సాధించడంతో తమిళనాడు రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. ద్రావిడ పార్టీలైన డీఎంకే, ఏఐఏడీఎంకే , బీజేపీలకు ప్రత్యామ్నాయంగా ఒక కొత్త శక్తి వైపు యువత మొగ్గు చూపుతోందని అన్నామలై గమనించారు. బీజేపీ సిద్ధాంతాల ముద్ర వల్ల తమిళనాడులో ఎదగడం కష్టమని గ్రహించిన ఆయన, విజయ్ తరహాలోనే ద్రావిడ సంస్కృతి, అవినీతి రహిత పాలన అజెండాతో యువతను ఆకట్టుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే పలువురు యువ నిపుణులు, అసంతృప్త నేతలు ఆయనతో టచ్‌లోకి వెళ్లినట్లు సమాచారం.

తమిళనాడు బీజేపీకి అన్నామలై రాజీనామా చేయడం ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బే. ఐపీఎస్ ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చిన ఈ యువనేత, ఇప్పుడు బీజేపీ చట్రం నుంచి బయటకు వచ్చి ఒంటరి పోరాటానికి సిద్ధమయ్యారు.

# వికారాబాద్ అభివృద్ధికి వేగం... సంక్షేమంలో కొత్త దిశ.!

### – తెలంగాణ అవతరణ వేడుకల్లో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి

వికారాబాద్ ప్రతినిధి, జూన్ 2( ప్రజా జ్యోతి): తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వికారాబాద్ కలెక్టరేట్ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకలు ఘనంగా సాగాయి. రాష్ట్ర



శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండున్నరేళ్లలో గ్రామీణ–పట్టణ ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ అనేక ప్రతిష్టాత్మక పథకాలు అమలు చేస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో "తెలంగాణ రైజింగ్–2047" విజన్‌తో రాష్ట్రాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 99 రోజుల "ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక" ద్వారా గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అభివృద్ధి, సేవల మెరుగుదలపై దృష్టి సారించినట్లు వివరించారు. జనగణనలో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొంటూ, 2026లో జరగనున్న జనగణనలో ప్రతి ఒక్కరూ తమ వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు. జిల్లాలో ఇప్పటివరకు 3 లక్షల 27 వేల నివాసాలలో గణన పూర్తి కాగా, 2 లక్షల 66 వేల గృహాలలో సర్వే పూర్తి చేసి 81.01 శాతం పురోగతి సాధించినట్లు తెలిపారు. జిల్లాలో అమలవుతున్న సంక్షేమ పథకాలపై స్పీకర్ విస్తృతంగా వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొత్తం 13,689 ఇళ్లు మంజూరు కాగా, వాటిలో 8,947 ఇళ్లు పూర్తి అయ్యాయి. ప్రస్తుతం 7,444 ఇళ్లు నిర్మాణంలో ఉండగా, 1,240 కుటుంబాలు గృహప్రవేశం చేశాయి. ఇప్పటివరకు రూ.186.63 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, జిల్లాలో 5 కోట్ల 68 లక్షల మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుని రూ.209.33 కోట్ల లబ్ధి పొందినట్లు తెలిపారు. డ్వాక్రా మహిళలకు సంవత్సరానికి రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు, బ్యాంక్ లింకేజ్ ద్వారా 8,797 సంఘాలకు రూ.1,513 కోట్లు పంపిణీ చేసినట్లు వివరించారు. పేదల సంక్షేమం కోసం గ్యాస్ సబ్సిడీగా రూ.10.43 కోట్లు, గృహజ్యోతి పథకం ద్వారా 1.45 లక్షల కుటుంబాలకు రూ.85.87 కోట్లు అందించగా, ఆరోగ్యశ్రీ కింద 36,969 మంది పేదలకు చికిత్స అందించి రూ.102.77 కోట్లు చెల్లించినట్లు తెలిపారు. చేయూత పెన్షన్ల ద్వారా లక్షకు పైగా లబ్ధిదారులకు ప్రతి నెల ఆర్థిక సహాయం అందుతున్నదన్నారు. ఆహార భద్రతలో భాగంగా జిల్లాలో 2.85 లక్షల రేషన్ కార్డుల ద్వారా 9.71 లక్షల యూనిట్లకు ప్రతి నెల 6,305 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరుగుతోందని తెలిపారు. రైతుల సంక్షేమం కోసం 1.13 లక్షల మంది రైతులకు రూ.863 కోట్ల రుణమాఫీ చేయగా, రైతు భీమా కింద 2,894 కుటుంబాలకు రూ.144.70 కోట్లు అందించినట్లు



వెల్లడించారు. వరి కొనుగోలు కింద 87,734 మెట్రిక్ టన్నులు, పత్తి కొనుగోలు కింద 7.91 లక్షల క్వింటాళ్లు సేకరించినట్లు తెలిపారు. విద్య, ఆరోగ్య రంగాల్లో కూడా కీలక చర్యలు చేపట్టినట్లు స్పీకర్ పేర్కొన్నారు. జిల్లాలో నాలుగు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు కాగా, కొడంగల్‌లో 430 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతోంది. కొత్త మెడికల్, నర్సింగ్ కళాశాలలు నిర్మాణంలో ఉండగా, వికారాబాద్‌లో 50 పడకల క్రిటికల్ కేర్ ఆసుపత్రి ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా మిషన్ భగీరథ ద్వారా 2.02 లక్షల ఇళ్లకు తాగునీరు అందిస్తున్నట్లు, విద్యుత్ సమస్యలు నివారించేందుకు 29 కొత్త సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రహదారుల అభివృద్ధికి రూ.2,815 కోట్లు మంజూరు చేసి పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వ్యవసాయ రంగంలో ఆయిల్ పామ్ సాగు 2,653 ఎకరాలకు విస్తరించగా, డ్రిప్ సాగు 7,950 ఎకరాలు, స్ప్రింక్లర్ సాగు 2,794 ఎకరాల్లో అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి సోలార్ ప్లాంట్లు, రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు, క్యాంటీన్ల ఏర్పాటు చేపడుతున్నట్లు తెలిపారు.

చట్టవ్యవస్థ బలోపేతానికి షీ టీమ్స్ ద్వారా మహిళల భద్రతకు చర్యలు తీసుకుంటూ 9 ఎఫ్ఐఆర్‌లు, 21 చిన్న కేసులు నమోదు చేసినట్లు, సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో 26,565 కేసులు నమోదు చేసినట్లు వెల్లడించారు. పర్యాటక అభివృద్ధిలో భాగంగా అనంతగిరి ప్రాంతానికి రూ.38 కోట్లు మంజూరు చేయగా, దానిని ప్రపంచ స్థాయి టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయడానికి రూ.1,000 కోట్ల మెగా ప్రాజెక్ట్‌కు ఒప్పందం కుదిరినట్లు తెలిపారు. కోట్‌పల్లి వాగు ప్రాజెక్టుకు రూ.90 కోట్లు మంజూరు చేసి సాగునీటి సదుపాయాలు మెరుగుపరుస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ప్రారంభిస్తున్న ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం ద్వారా ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల భద్రత కల్పిస్తున్నట్లు, విద్యార్థులకు ఉదయం అల్పాహార పథకాన్ని కూడా అమలు చేయనున్నట్లు స్పీకర్ ప్రకటించారు. జిల్లా అభివృద్ధిలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి వికారాబాద్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. అవతరణ దినోత్సవ సందర్భంగా వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వివిధ శాఖల్లో ఉత్తమ సేవలందించిన ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలను స్పీకర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా, జిల్లా అదనపు కలెక్టర్ లు ఉమా శంకర్ ప్రసాద్, కె.వెంకటాచారి, తాండూర్, పరిగి శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి, టి.రామ్మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య, వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చాపల శ్రీనివాస్ వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాల దిశగా తెలంగాణ ప్రస్థానం

### సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయమే ప్రభుత్వ ధ్యేయమన్న మంత్రి దామోదర రాజనర్సింహ

### సంగారెడ్డిలో ఘనంగా రాష్ట్ర అవతరణ వేడుకలు

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్:జూన్ 2: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి 12 ఏళ్లు పూర్తైన సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం మంగళవారం పండుగ వాతావరణాన్ని తలపించింది. జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు దేశభక్తి, ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసి నివాళులర్పించారు.వేడుకల్లో సంక్షేమ పథకాల పంపిణీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 768 స్వయం సహాయక సంఘాలకు రూ.69.19 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను మంత్రి అందజేశారు. అలాగే దృష్టిలోపం కలిగిన విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ట్రాన్స్‌జెండరలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసి ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కట్టుబడి ఉందనే సందేశాన్ని చాటిచెప్పారు.





తెలంగాణ ఆత్మగౌరవం, అభివృద్ధి సంకల్పాలకు ప్రతీకగా నిలిచాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం ప్రజలనుద్దేశించి ప్రసంగించిన మంత్రి, తెలంగాణ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి, సామాజిక న్యాయం అనే మూడు ప్రధాన సూత్రాలతో పాలన సాగిస్తోందని తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో దేశానికి ఆదర్శంగా ఎదుగుతోందని, ఈ అభివృద్ధి యాత్రలో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు.

తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను మంత్రి ఘనంగా సన్మానించారు. ఉద్యమ వీరుల త్యాగాలు రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని, వారి కలలను సాకారం చేయడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. అంతకుముందు ఐబీ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద

పీఎం శ్రీ పాఠశాలల వేసవి శిబిరాల్లో విశిష్ట సేవలు అందించిన ప్రధానోపాధ్యాయులను సన్మానించడం ద్వారా విద్యా రంగానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత మరోసారి స్పష్టమైంది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకోగా, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.

వివిధ ప్రభుత్వ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించిన మంత్రి, ప్రజలకు అందుతున్న సేవలు, సంక్షేమ కార్యక్రమాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ అభివృద్ధి, సమానత్వం, సంక్షేమం వైపు రాష్ట్రం సాగిస్తున్న ప్రస్థానానికి ప్రతీకగా నిలిచిందని ఈ వేడుకలు చాటిచెప్పాయి.

## సంక్షేమం నుంచి సంక్షోభంలోకి తెలంగాణ

మొదటిపేజీ తరువాయి..

ఉద్యమ స్ఫూర్తిని ప్రజల్లో నింపేందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నో పాటలు రాశారని కేటీఆర్ గుర్తు చేశారు. ఉద్యమ ప్రస్థానంలో కేసీఆర్ అనేక పాత్రలు పోషించారని, తెలంగాణ సాధన కోసం తన జీవితాన్నే అంకితం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో' అనే నినాదంతో ముందుకు సాగి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. కేసీఆర్ జీవిత గాథపై సినిమా తీయాలని ఒక దర్శకుడు తనను కలిసిన సందర్భాన్ని కేటీఆర్ ప్రస్తావించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆలోచిద్దామని కేసీఆర్ చెప్పారని, తెలంగాణ ఆవిర్భావం అనేది అన్ని ప్రతికూల పరిస్థితులను ఛేదించి సాధించిన



చారిత్రక విజయమని ఆ దర్శకుడు అభిప్రాయపడ్డారని తెలిపారు. కేసీఆర్ అనే మూడు అక్షరాల ముందు 'ముఖ్యమంత్రి' అనే పదవి చాలా చిన్నదిగా కనిపిస్తుందని ఆయన వ్యాఖ్యానించినట్లు చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై ఆందోళన వ్యక్తం చేసిన కేటీఆర్.. 'పుష్కర తెలంగాణ ఇప్పుడు ముష్కరుల తెలంగాణగా మారిపోయింది. నిష్ఫల తెలంగాణగా మారిపోయింది' అని విమర్శించారు. తెలంగాణ సాధన కోసం పదవిని మాత్రమే కాదు.. అవసరమైతే ప్రాణత్యాగానికీ సిద్ధపడ్డ నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యతో బాధపడిన ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించి వేలాది కుటుంబాల కష్టాలను తీర్చిన నాయకుడు కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్ర అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొందరు ఉద్దేశపూర్వకంగా విస్మరిస్తున్నారని ఆరోపించారు. రాజకీయ పరిస్థితులపై స్పందిస్తూ.. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒంటరిగానే విజయం సాధించిందని, 2023 ఎన్నికల్లో కూడా ఒంటరిగానే పోటీ చేసి స్వల్ప తేడాతో ఓడిపోయిందని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అడ్డదారిలో అధికారంలోకి వచ్చిందని ఆరోపిస్తూ, ప్రస్తుతం రాష్ట్రాన్ని వెనక్కి నెట్టే విధంగా పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై విమర్శలు చేస్తూ.. గ్యారంటీల హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక, పరిపాలనా వ్యవస్థలను దెబ్బతీస్తోందని ఆరోపించారు. 'వడ్డించిన విస్తరి లాంటి తెలంగాణను కుక్కలు చింపిన విస్తరిగా మార్చుతున్నారు' అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సంక్షేమం, అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిన తెలంగాణ ప్రస్తుతం సంక్షోభంలో కూరుకుపోయిందని కేటీఆర్ అన్నారు. అయితే ఈ పరిస్థితులు శాశ్వతం కాదని, 2028 డిసెంబర్‌లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు మరోసారి బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## తెలంగాణ సంస్కృతిని ముందుకు తీసుకెళతాం

మొదటిపేజీ తరువాయి..

పరుడి చేతుల్లోకి వెళ్ళింది. తెలంగాణ కలలును సాకారం చేస్తాం' అని నితిన్ నబీన్ పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా



రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. అలానే కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఢిల్లీలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, టీజీ బీజేపీ చీఫ్ రామచందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నితిన్ నబీన్ రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి, ప్రజల పోరాట స్ఫూర్తిని కొనియాడుతూ, అభివృద్ధి పథంలో రాష్ట్రం మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. చిన్న రాష్ట్రాల అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్ లాంటి రాష్ట్రాలు ఏర్పాటు చేశాం. తెలంగాణ అభివృద్ధి కోసం రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇచ్చాం. తెలంగాణ అమరవీరులకు నివాళులర్పిస్తున్నా. అమరవీరుల కలలు కన్న రీతిలో ఇంకా రాష్ట్రం వెనుకబడి ఉంది. చిన్నమ్మ సుష్మా స్వరాజ్ తెలంగాణ ఏర్పాటుకు కృషి చేశారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన వారు అధికారంలో ఉన్నారు. రాష్ట్రా అభివృద్ధికి బీజేపీ కట్టుబడి ఉంది. జార్ఖండ్ ఏర్పాటు సమయంలో జార్ఖండ్ ఏర్పాటు కానివ్వం అన్నవారే ఇప్పుడు ప్రభుత్వంలో ఉన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967